
శుభోదయం
ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!
WWW.SUBHODAYAMDAILY.COM
ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 సంచిక : 219 ఎడిటర్ : వి. శ్రీనివాసరావు పేజీలు :8 శనివారం 1 నవంబర్ 2025




# రాజధాని నిర్మాణ పనులు చకచకా జరగాలి

నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి కావాలి

రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లలో రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు

సీఆర్డీఏ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి**

రాజధాని నిర్మాణ పనులు జాప్యం లేకుండా జరగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న లక్ష్యానికి నిర్మాణాలు పూర్తి కావాలని చెప్పారు. రాజధాని నిర్మాణ పనుల పురోగతి, బ్యూటిఫికేషన్, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై శుక్రవారం క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఏయే నిర్మాణాలను ఎంత వరకు పూర్తి చేశారు..? వర్క్ ఫోర్స్ ఏ మేరకు ఉంది..? నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్, మెషినరీని ఆయా సంస్థలు ఏ మేరకు సమకూర్చుకున్నాయనేదానిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏయే భవనాలను ఎప్పటిలోగా పూర్తి చేయాలో నిర్ధిష్ట సమయాన్ని నిర్దేశించుకున్నామని... ఆ మేరకు పనులను పూర్తి చేయాల్సిందేనని సీఎం స్పష్టం చేశారు. నిర్మాణాల్లో వేగంతో పాటు.. నాణ్యత ప్రమాణాలను పక్కాగా పాటించాలని ఆదేశించారు. పనుల పురోగతిపై ప్రతి 15 రోజులకోసారి సమీక్షిస్తానని చెప్పారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నిర్మాణ పనుల్లో కొంత మేర జాప్యం జరిగినా.. రానున్న రోజుల్లో దాన్ని భర్తీ చేసేలా నిర్మాణాల్లో వేగం పెంచాలని చంద్రబాబు సూచించారు. ఇంకా కొన్ని నిర్మాణ సంస్థలు వర్క్ ఫోర్స్, మెషీనరీని పూర్తి స్థాయిలో కేటాయించలేదని... ఇలా ఉన్న సంస్థలు తమ పనితీరు మెరుగుపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక రాజధాని భవనాల నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ మేరకు గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి చెప్పారు. రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎంతవరకు పూర్తైందని సీఎం ఆరా తీశారు. రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ల విషయంలో రైతులకు ఏ మాత్రం ఇబ్బందులు రానివ్వొద్దని మంత్రి నారాయణ, అధికారులను సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్లకు సంబంధించిన వివరాలు అధికారులు అందించారు. ఇంకా 2,471 మంది - మిగతా3లో

## నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి



- కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించాలి
- తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రూపొందించడంతో పాటు పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలి
- ఏలేరు కాలువ గట్టు పటిష్ఠతకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం

**అమరావతి**

మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. తీర - మిగతా3లో



## ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్నవాయు కాలుష్యం

- ఢిల్లీలో వాయు కాలుష్యం ఎఫెక్ట్.. 75 శాతం కుటుంబాల్లో వైరల్ ఇన్ఫెక్షన్లు
- సర్వేలో సంచలన విషయాలు
- వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి
- ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతం

## చర్యలు తప్పవు..




- పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదు..
- సీఎం చంద్రబాబు వార్నింగ్
- టీడీపీ నేతలకి సంబంధించిన తిరువూరు విభేదాలపై చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం
- పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదని హెచ్చరించారు.

**అమరావతి**

టీడీపీ నేతలకి సంబంధించిన తిరువూరు విభేదాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ లైన్ ఎవరూ దాటినా సహించేది లేదని హెచ్చరించారు. టీడీపీ తిరువూరు విభేదాలకి కారణమైన ఇరువురు నేతలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులతో తాను కూడా మాట్లాడుతానని స్పష్టం చేశారు సీఎం చంద్రబాబు. ఆ తర్వాత కూడా పరిస్థితి చక్కబడకపోతే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు క్రమశిక్షణ కమిటీ ఈ విషయాన్ని ఇరువురు నేతలకి చెప్పాలని సూచించారు. ఇవాళ(శుక్రవారం) టీడీపీ నేతలతో చంద్రబాబు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పార్టీకి సంబంధించిన - మిగతా3లో

## మన సత్తా ఏంటో ఉగ్రవాదులకు తెలిసింది

- 'ఎవరైనా మనదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే.. భారత్ వారి భూభాగంలోకి చొరబడి మరీ దెబ్బకొడుతుంది
- మన దేశం నిజమైన బలం ఏంటో పాక్, ఆ ఉగ్రవాదులకు తెలిసింది'
- దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉంది



## తుఫాన్ అనంతరం పంట నష్టంపై జాగ్రత్తగా అంచనాలు వెయ్యాలి



- పంట రక్షణకు రైతులు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని అదేశించిన మంత్రి
- పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని సూచించిన మంత్రి
- వ్యవసాయ శాఖమంత్రి అచ్చెన్నాయుడు

**అమరావతి**

మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, పంట రక్షణ చర్యలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు జాయింట్ డైరెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతుల కష్టానికి ప్రతిఫలం లభించేలా ప్రభుత్వం అన్ని - మిగతా3లో



## రెండుదేశాలపై ప్రభావం ఉండొద్దు కానీ..

- ఆ బిడ్డ గురించే మా బాధ అంతా
- రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి తగిన స్పందన రాకపోవడంపై ఆందోళన
- "రెండు దేశాల సంబంధాలను ప్రభావితం చేసే ఎలాంటి ఉత్తర్వులను మేం జారీ చేయాలని అనుకోవడం లేదు.

# ఢిల్లీలో రోజురోజుకీ క్షీణిస్తోన్నవాయు కాలుష్యం

**న్యూ ఢిల్లీ** :దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం రోజురోజుకీ క్షీణిస్తోంది. దీపావళి తర్వాత గాలి నాణ్యత ప్రమాదకరస్థాయికి చేరింది. ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలో ఏక్యూఐ లెవెల్స్ 400కిపైనే నమోదవుతున్నాయి. ఈ వాయు కాలుష్యం రాజధాని ప్రాంత వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. విషపూరిత గాలి ప్రజారోగ్య సంక్షోభానికి దారి తీస్తోంది. గాలి కాలుష్యం కారణంగా ప్రతీ ఇంట్లో ఒకరు ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతమవుతున్నారు. కమ్యూనిటీ ప్లాట్‌ఫామ్ లోకల్ సర్కిల్స్ నిర్వహించిన సర్వేలో కీలక విషయం వెల్లడైంది.ఢిల్లీ-ఎన్సీఆర్ ప్రాంతంలోని దాదాపు 75 శాతం కుటుంబాల్లో కనీసం ఒకరు (ప్రతీ కుటుంబంలో) అనారోగ్యంతో ఉన్నారని తేలింది. ఢిల్లీ, గురుగ్రామ్, నోయిడా, ఫరీదాబాద్, ఘజియాబాద్ నుంచి దాదాపు 15,000 కంటే ఎక్కువ కుటుంబాలపై ఈ సర్వే చేశారు. ఈ సర్వేలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగినట్లు తేలింది. నాలుగు కుటుంబాలకు గానూ మూడు కుటుంబాల్లో ఎవరో ఒకరు అనారోగ్యంతో బాధపడుతున్నారు. శ్వాసకోశ సమస్యలు, దగ్గు, గొంతు నొప్పి, ముక్కు దిబ్బడ, కళ్ల మంటలు, తలనొప్పితో ఇబ్బందిపడుతున్నారు.గత నెల చివరిలో అంటే సెప్టెంబర్ చివరిలో దాదాపు 56 శాతం ఇండ్లలో ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్య సమస్యలను నివేదించగా.. అక్టోబర్ చివరికి ఆ సంఖ్య 75 శాతానికి పెరిగింది. దాదాపు 17 శాతం కుటుంబాల్లో నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఉన్నారు. 25 శాతం కుటుంబాల్లో ఇద్దరు నుంచి ముగ్గురు అనారోగ్య సభ్యులు ఉన్నారు. 33 శాతం కుటుంబాల్లో ఒక వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతుండగా..



25 శాతం కుటుంబాలు మాత్రమే అందరూ ఆరోగ్యంగా ఉన్నారని ఈ సర్వేలో తేలింది.

పెరుగుతున్న వైరల్ ఇన్ఫెక్షన్ కేసులు

రాజధాని అంతటా ఊ3ఔ2 ఫ్లూ (ఊ3ఔ2 తినిటశ్రీబీవనిళిజీ), ఇతర వైరల్ ఇన్ఫెక్షన్ల కేసుల్లో స్థిరమైన పెరుగుదల కనిపిస్తోందని వైద్యులు తెలిపారు. ప్రతి ఒక్కరిలో దీర్ఘకాలిక జ్వరం, దగ్గు, గొంతు నొప్పి, అలసట, ఒళ్లు నొప్పులు, శ్వాసకోశ ఇబ్బందులు వంటి లక్షణాలు ఉన్నాయని చెప్పారు. వారు కోలుకునేందుకు కూడా చాలా సమయం పడుతోందని వివరించారు. ఈ వైరల్ ఇన్ఫెక్షన్లు పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారినే ఎక్కువగా ప్రభావితం చేస్తున్నట్లు తెలిపారు.

# అమెరికా, చైనాల కొత్త ప్రయాణం

**న్యూఢిల్లీ :** అగ్రరాజ్యం అమెరికా? రెండో అగ్రరాజ్యం చైనా.. ఈ రెండు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది. ట్రంప్ 2.0 పాలనలో చైనాపై సుంకాలతో విరుచుకుపడు తున్నాడు. చైనా కూడా ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. అమెరికా దిగుమతు లపైనా సుంకాలు విధిస్తోంది. మరోవైపు అమెరికాకు ఎగమితి చేసే రేర్ ఎర్త్ మినరల్స్‌పై పట్టు బిగిస్తోంది. దీంతో ఇరు దేశాల మధ్య కోల్డ్ వార్ కొనసాగుతోంది. ఇలాంటి తరుణంలో ఇరు దేశాల అధినేతలు తాజాగా భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. దక్షిణ కొరియా నగరం బూసాన్‌లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్ పింగ్ మధ్య గురువారం జరిగిన భేటీ ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. రెండు గంటలపాటు ముగిసిన ఈ చర్చలు గత కొన్ని నెలలుగా ఉత్కంఠ రేపిన వాణిజ్య ఉద్రిక్తతలకు కొంత ఊరట తీసుకువచ్చాయి.చైనాపై విధించిన 20 శాతం ఫెంటనిల్ టారిఫ్‌ను 10 శాతానికి తగ్గించారని ట్రంప్ ప్రకటించారు. ఫెంటనిల్ ముడి పదార్థాల అక్రమ రవాణాను అరికట్టే అంశంపై జిన్ పింగ్ వ్యక్తిగతంగా కట్టుబడి ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం అమెరికాలో పెరుగుతున్న ఓపియాయిడ్ వ్యసన సంక్షోభానికి పరిష్కారం కోసం ద్వైపాక్షిక సహకారానికి నాంది అని పరిశీలకులు అభిప్రాయపడ్డారుఇక ఇదే సమయంలో అరుదైన ఖనిజాల సరఫరాలో ఇటీవల తలెత్తిన సంక్షోభం ఈ సమావేశంలో పరిష్కారమైంది. ఇరుదేశాలు ఒక సంవత్సర కాలానికి ఎగుమతి?దిగుమతి నిర్బంధాలపై సడలింపు ఇవ్వడానికి అంగీకరించాయి. గతంలో 100 శాతం సుంకాల హెచ్చరికలు అమెరికా నుంచి రావడం, ఇప్పుడు వాటి ఉపసంహరణ చైనా పరిశ్రమలకు ఉపశమనం తీసుకువచ్చింది. చైనాతో రైతు ఉత్పత్తుల వ్యాపారం మళ్లీ మొదలవుతుందని ట్రంప్ ప్రకటించారు.



అమెరికా సోయాబీన్ ఎగుమతులకు చైనా తక్షణ అనుమతి ఇవ్వడంతో మధ్య పశ్చిమ రాష్ట్రాల వ్యవసాయ రంగానికి ఇది కీలక మలుపుగా మారనుంది.ట్రంప్ ప్రకారం, యూరప్ సంక్షోభ పరిష్కారంలో చైనా సహకరించడానికి అంగీకరించింది. ఈ అంశం వాషింగ్టన్?బీజింగ్ సంబంధాలను కేవలం ఆర్థికం దాటి గ్లోబల్ భద్రతా స్థాయి వరకు విస్తరింపజేసే అవకాశముంది. ఈ చరిత్రాత్మక భేటీ ఎయిర్‌పోర్టు పరిధిలో జరగడం ఆశ్చర్యం కలిగించింది. అయితే సమయాభావం కారణంగా తక్షణంగా ఈ వేదికను ఎంచుకున్నట్లు తెలింది. షెడ్యూల్ ప్రకారం ట్రంప్ వెళ్లే ముందు చివరి నిమిషంలో భేటీ ఏర్పాటు కావడంతో అది తాత్కాలిక ప్రదేశంలో పూర్తయింది.ప్రసంగంలో ట్రంప్ జిన్ పింగ్‌ను 'తన కాలంలో అత్యంత మేధావి నాయకుడు'గా చిత్రీకరించారు. "10లో 12 మార్కులు ఆయనకు ఇవ్వగలను" అని ఆయన వ్యాఖ్యలు రెండు దేశాల మధ్య వ్యక్తిగత సాన్నిహిత్యాన్ని ప్రతిబింబించాయి.ఈ భేటీతో తాత్కాలిక ఉద్రిక్తత తగ్గినప్పటికీ, పూర్తి వాణిజ్య ఒప్పందానికి మార్గం ఇంకా ప్రారంభ దశలోనే ఉందని నిపుణులు భావిస్తున్నారు. అమెరికా వచ్చే ఏడాది చైనాపై వాణిజ్య విధానాల్లో సడలింపు ఇచ్చే అవకాశం ఉందన్న సంకేతాలు ఈ సమావేశం ద్వారా వెలుగులోకి వచ్చాయి.

# కోటి ఉద్యోగాల హామీ.. బీహార్ ఎన్డీయే మేనిఫెస్టో రిలీజ్

**పాట్నా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార ఎన్డీయే కూటమి మేనిఫెస్టో విడుదల చేసింది. కోటి ఉద్యోగాల హామీతో పాటు కోటి మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యంగా అందులో ప్రకటించుకుంది. శుక్రవారం పాట్నాలోని మౌర్య హొటల్‌లో జరిగిన కార్యక్రమంలో బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్డీయే జాయింట్ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం నితీశ్‌కుమార్‌తో పాటు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్‌కు సరిగ్గా వారం ఉంది(నవంబర్ 6న). ఈలోపు.. నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ వికసిత్ బీహార్ కోసం సంకల్ప పత్ర పేరిట ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. వలస కార్మికుల సంఖ్య అధికంగా ఉన్న రాష్ట్రంలో కోటి ఉద్యోగాల హామీ కీలక ప్రకటనగా మారే అవకాశం కల్పిస్తోంది. అలాగే.. మహిళా సాధికారత పేరిట లక్షపతి దీదీల హామీపైనా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది. అంతేకాదు.. అధికారంలోకి మళ్లీ వస్తే, నైపుణ్య గణాంక సర్వే నిర్వహిస్తామని హామీ చేర్చింది.

యువతకు కోటి ఉద్యోగాల హామీ

కోటి మంది మహిళలను లక్షాధికారుల్నిచేసే లక్ష్యంతో లక్‌పతీ దీదీ

ప్రతి జిల్లాలో కర్మాగార నిర్మాణం

రైతులకు భరోసా పెంపు(రూ.6 వేల నుంచి రూ.9 వేలకు పెంపు)



మత్స్యకారుల సాయం డబుల్(రూ.9వేలు)

వ్యవసాయ మౌలిక సదుపాయాల్లో లక్ష కోట్ల పెటటుబడి

ఎస్సీ విద్యార్థులకు రూ.2 వేల సాయం

పాఠశాలలు పునరుద్ధరించడానికి నిధుల కేటాయింపు

కేజీ టు పీజీ దాకా ఉచిత విద్య హామీ

స్కిల్ సెంటర్ల ఏర్పాటు

రైల్వే లైన్ల విస్తరణ, అభివృద్ధి ప్రాజెక్టులు

10 కొత్త పారిశ్రామిక పార్కుల నిర్మాణం.. ఇలా ఉన్నాయి

ఇప్పటికే.. బీహార్ అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టోను విపక్ష మహాగట్‌బంధన్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. బీహార్ కా తేజస్వి ప్రణ్ పత్ర అనే టైటిల్‌తో ఆర్జేడీ నేత, కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్, కాంగ్రెస్ నేత పవన్ ఖేరా సమక్షంలో మేనిఫెస్టోను విడుదల చేశారు. అందులో.. రాష్ట్రంలోని అన్ని కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మేనిఫెస్టో వాగ్దానం చేసింది. 20 రోజుల్లో ప్రతి కుటుంబంలోని ఒక వ్యక్తికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని తెలిపింది. జీవికా దీదీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా శాశ్వత హోదా కల్పిస్తామని ప్రకటించింది. కాంట్రాక్టు కార్మికులు, ఔట్‌సోర్సింగ్ వర్కర్లను పెర్మనెంట్ చేస్తామని, పాత పెన్షన్ పథకాన్ని తిరిగి తీసుకువస్తామని తెలిపింది. రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఇస్తామని, మండీ, మార్కెట్ కమిటీలు పునరుద్ధరిస్తామని పేర్కొంది. జన్ స్వాస్థ్య సురక్ష యోజన కింద ప్రతి ఒక్కరికీ రూ.25 లక్షల ఉచిత ఆరోగ్య బీమా కల్పిస్తామని, జనాభాకు అనుగుణంగా 50 శాతం రిజర్వేషన్‌ను పెంచుతామని హామీ ఇచ్చింది.

## రెండుదేశాలపై ప్రభావం ఉండొద్దు కానీ..



బిడ్డ సంరక్షణపై భారత్‌కు చెందిన భర్త, రష్యాకు చెందిన భార్య చేస్తోన్న న్యాయ పోరాటం పై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి తగిన స్పందన రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది. "రెండు దేశాల సంబంధాలను ప్రభావితం చేసే ఎలాంటి ఉత్తర్వులను మేం జారీ చేయాలని అనుకోవడం లేదు. ఇది ఒక చిన్నారికి సంబంధించిన కేసు. ఇది చాలా సున్నితమైన అంశం. తన తల్లితో ఉన్నందున ఆ బిడ్డ క్షేమంగా ఉన్నాడని మేం ఆశిస్తున్నాం. ఇది చిన్నారుల అక్రమ రవాణా కేసు కాదని మేం భావిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమె వివరాలను సేకరించేందుకు అధికారులకు రెండు వారాల గడువు ఇచ్చింది. గత విచారణలో కోర్టు స్పందిస్తూ.. "తల్లి లేక తండ్రికి ఇంతవరకు చిన్నారి కస్టడీ అప్పగించలేదు. సుప్రీంకోర్టు కస్టడీ నుంచి ఆ బిడ్డను లాగేసుకుపోయారు" అని తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే. తన నుంచి విడిపోయిన రష్యన్ మహిళ వద్ద ఉన్న బిడ్డ సంరక్షణ కోసం భారత్‌కు చెందిన తండ్రి పోరాడుతున్నాడు. గతంలో న్యాయస్థానం ఆదేశాలను ఆమె పట్టించుకోలేదని ఆరోపించారు. జులై 7 నుంచి బిడ్డతోపాటు ఆమె ఆచూకీ తెలియడం లేదని, ఆమెను కోర్టు పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. జులై 4న రష్యన్ ఎంబసీ వెనుక ద్వారం నుంచి ఓ దౌత్యాధికారి ఆమెను లోపలికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోందన్నారు. ఆమె సరిహద్దు దాటి నేపాల్‌లోకి ప్రవేశించి.. అక్కడి నుంచి షార్జా మీదుగా రష్యాకు వెళ్లినట్లుగా భావిస్తున్నామని గత విచారణలో కేంద్రం వెల్లడించింది. మాస్కోలోని భారత ఎంబసీ ఆమె వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా.. రష్యా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని విదేశాంగశాఖ వెల్లడించింది. దిల్లీ పోలీసులు ఇదే విషయాన్ని వెల్లడించారు. భర్త ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఉంటే.. ఆ మహిళ అంత సులువుగా దేశం దాటి వెళ్లగలిగేవారు కాదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆమె జాడ గుర్తించేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే ఆదేశించింది.

## పోలీసులు - నక్సల్స్ మధ్య భీకర పోరు



**రాయ్‌పూర్:** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో మరోమారు తుపాకీ గర్జించింది. 288 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉండే ఈ గుట్టలు తెలంగాణ ప్రాంతంలో 90 కిలోమీటర్ల పొడవునా ఉన్నాయి. ఏప్రిల్, మే నెలల్లో ఇక్కడ భద్రత బలగాలు తొలుత 'బచావో కర్రెగుట్టలు'.. ఆ తర్వాత 'ఆపరేషన్ కర్రెగుట్టలు' పేరుతో నక్సల్స్ ఏరివేతకు 24 వేల మంది పోలీసులను మోహరించాయి. డ్రోన్లతో గుట్టలను జల్లెడ పట్టాయి. అయితే.. ఆరుగురు పీఎల్‌జీ సభ్యుల(వీరిలో ముగ్గురు మహిళలు) ఎన్‌కౌంటర్ మినహా.. పెద్దగా పురోగతిని సాధించలేకపోయాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో ఛత్తీస్‌గఢ్‌లోని కేంద్ర బలగాలు దేశ సరిహద్దులకు వెళ్లాయి. దీంతో.. ఉన్నఫళంగా ఆపరేషన్ కర్రెగుట్టలకు బ్రేక్ పడింది. ఆ తర్వాత ఛత్తీస్‌గఢ్ బలగాలు సైతం అబూజ్‌మఢ్‌పైనే ఎక్కువగా ఫోకస్ చేశాయి. కర్రెగుట్టల్లో 30కి పైగా భారీ కొండలు ఉండగా.. అప్పట్లో భద్రతాబలగాలు నీలం కొండ(సరాయ్), దోబే కొండలు, ఆలుబాకల్లో మూడు బేస్ క్యాంపులను ఏర్పాటు చేశాయి. వెయ్యి మంది మావోయిస్టులు తలదాచుకున్న ఓ కలుగును గుర్తించాయి. అంతకు మించితే.. పెద్దగా పురోగతి సాధించింది లేదు. శుక్రవారం ఉదయం భద్రతాబలగాల బేస్ క్యాంపులపై మావోయిస్టులు మెరుపు దాడులు చేసినట్లు సమాచారం. "కేంద్ర బలగాలు కొత్త క్యాంపును ఏర్పాటు చేసే క్రమంలో కర్రెగుట్టల్లోకి వెళ్లాయి. ఆ సమయంలో మావోయిస్టులు కాల్పులు జరిపారు. దానికి ప్రతిగా భద్రతాబలగాలు ఎదురు కాల్పులకు దిగాయి. సుమారు గంట పాటు కాల్పులు కొనసాగాయి. ఇరువైపులా ప్రాణనష్టం జరిగిన దాఖలాలు కనిపించడం లేదు" అని ఓ అధికారి 'సాక్షి డిజిటల్'కు వివరించారు.

**ఇంకా 400 మంది మావోయిస్టులు?**

తాజా ఘటనతో కర్రెగుట్టల్లో ఇంకా 400 మంది దాకా మావోయిస్టులు తలదాచుకుని ఉంటారని కేంద్ర బలగాలు భావిస్తున్నాయి. గతంలో జరిగిన ఎన్‌కౌంటర్ల సందర్భంలోనూ పీఎల్‌జీ దళ కమాండర్లు మృతిచెందారని, ఇప్పుడు కూడా హిడ్మా నేతృత్వంలోని పీఎల్‌జీ ఒకటో బెటాలియన్ దళానికి చెందిన మావోయిస్టులు కర్రెగుట్టల్లోని కొండల్లో తలదాచుకుని ఉంటారని అభిప్రాయపడుతున్నాయి. తాజా ఘటనతో పోలీసులు కూంబింగ్‌ను ముమ్మరం చేశారు. అయితే.. మోంథా తుఫాను కారణంగా కురిసిన భారీ వర్షాలతో కర్రెగుట్టల్లో నడక కష్టంగా మారిందని, బురద, ఊబులతో ప్రమాదం పొంచి ఉందని బలగాలు భావిస్తున్నాయి. కూంబింగ్ మార్గాల్లో విష సర్పాలు కనిపిస్తున్నట్లు చెబుతున్నాయి. దాంతో.. డ్రోన్ల సాయంతో కూంబింగ్‌కు సన్నాహాలు చేస్తున్నాయి.

## మన సత్తా ఏంటో ఉగ్రవాదులకు తెలిసింది



'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. మన దేశం నిజమైన బలం ఏంటో శత్రుదేశానికి తెలిసిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు, భారతదేశ తొలి ఉప ప్రధాని, ఉక్కు మనిషి సర్దార్ వల్లబాయి పటేల్ 150వ జయంతి సందర్భంగా గుజరాత్‌లోని ఐక్యతా విగ్రహం వద్ద ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని ప్రస్తావించారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ తన శత్రుదేశ భూభాగంలోకి ప్రవేశించి దాడి చేయగలదన్న స్పష్టమైన సందేశాన్ని ప్రపంచానికి పంపిందన్నారు. 'ఎవరైనా మనదేశం వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే.. భారత్ వారి భూభాగంలోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచమంతా చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో పాక్, ఆ ఉగ్రవాదులకు తెలిసింది' అని ప్రధాని వ్యాఖ్యానించారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు.

# తుఫాన్ అనంతరం పంట నష్టంపై జాగ్రత్తగా అంచనాలు వెయ్యాలి

-మొదటిపేజీ తరువాయి

విధాలుగా అండగా ఉంటుందని మంత్రి అచ్చెన్న తెలిపారు. పంట నష్టం తగ్గించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వ్యవసాయ, హార్టికల్చర్, గ్రౌండ్ వాటర్ మరియు మెట్రోలాజికల్ అధికారులతో సమన్వయం కలిగి పనిచేయాలని సూచించారు. ప్రతి మండల వ్యవసాయాధికారి స్థాయిలో పంట నష్టం అంచనాలు ఖచ్చితంగా సేకరించి, రైతులకు తక్షణ ఉపశమనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో శాస్త్రవేత్తల సహాయంతో పంట రక్షణ పద్ధతులు అమలు చేయాలని సూచించారు. రైతుల సమస్యలు, నష్టాలపై అధికారుల నుంచి సమగ్ర నివేదిక అందించాలని, వాటిని త్వరగా ప్రభుత్వానికి సమర్పించి సాయం అందించే దిశగా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. రైతు భవిష్యత్తు మనకు ప్రాధాన్యం. ప్రతి ధాన్యపు గింజ విలువైనది. రైతుకు నష్టం రాకుండా ప్రతి అధికారి నిబద్ధతతో వ్యవహరించాలి అని పేర్కొన్నారు. గురువారం క్రిష్ణా జిల్లాలో పంట ముంపు ప్రాంతాలు పర్యటించినప్పుడు రైతులు తమ పంట నష్టం క్రింద నమోదు చేసుకుంటే ఆ భూమిపై పండిన వరి అమ్ముకోడానికి అవ్వదు అని రైతులు నాతో చెప్పుకున్నారని, వ్యవసాయశాఖ మరియు సివిల్ సప్లయి డిపార్ట్మెంట్ వాళ్లతో మాట్లాడటం జరిగింది. వారకి పూర్తి సూచనలు (ఇన్ స్ట్రక్షన్స్) ఇవ్వడం జరిగింది. గతంలో %వాణ=ఖీ% రిలీఫ్ కింద పరిహారం తీసుకున్న వారు




అందరికీ ఈ ఇబ్బంది వచ్చింది. కావున ఈ సారి ఆ ఇబ్బంది రాకుండా ఇరు శాఖలకు సూచనలు ఇవ్వడం జరిగిందని మంత్రి తెలియజేశారు.

**వరి పంటకు నష్టాన్ని తగ్గించుకోవడానికి రైతులు తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలి**

మొంథా తుఫాను కారణంగా కృష్ణ, గోదావరి, డెల్టా జిల్లాల్లో వరి పంట పూత దశ, పాలు పోసుకునే దశ మరియు కోత దశల్లో ఉండగా భారీ ఈదురుగాలులు, వర్షాల ప్రభావంతో అనేక వరి చేలు పడిపోయి నీట మునిగిన నేపథ్యంలో, నష్టం తీవ్రత తగ్గించేందుకు రైతులు అత్యవసరంగా కొన్ని కీలక చర్యలు తీసుకోవాలని మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు సూచించారు. పూత దశ నుంచి పాలు పోసుకునే దశ వరకు పొలాల్లో నిల్వ ఉన్న నీటిని వెంటనే అంతర్గత కాలువల ద్వారా తొలగించడం అత్యంత ముఖ్యం. నీరు తగ్గిన వెంటనే ఎకరాకు 400 మి.లీ హెక్సాకోనాజోల్ లేదా 200 మి.లీ ప్రోపికోనాజోల్ పిచికారీ చేయడం ద్వారా మాగుడు తెగుళ్ల వ్యాప్తి తగ్గుతుందని సూచించారు. పరిస్థితులు అనుకూలిస్తే పడిపోయిన చేలను పైకి లేపి కట్టుకోవాలి. అలాగే నిలబడి ఉన్నా, పడిపోయినా గింజలు రంగు మారకుండా, మాగుడు మరియు మానిపండు తెగుళ్లు వ్యాప్తి చెందకుండా ఎకరాకు 200 మి.లీ ప్రోపికోనాజోల్ తప్పనిసరిగా పిచికారీ చేయాలి. పాలు పోసుకునే దశలో ఉన్న పంటలకు కూడా ఇదే విధంగా నీటిని కాలువల ద్వారా తొలగించి చేలను పైకి లేపడం కీలకం. గింజ గట్టిపడే దశ మరియు కోత దశలో చేలు నీట మునిగితే వెంటనే నీటిని బయటకు పంపాలి. కోత దశలో కంకిలో మొలకలు కనిపిస్తే, నీరు బయటకు తీసిన తర్వాత 5% ఉప్పు ద్రావణం (లీటరు నీటికి 50 గ్రా ఉప్పు) పిచికారీ చేయడం ద్వారా మొలక పడటం, రంగు మారడాన్ని తగ్గించవచ్చు. గింజ గట్టిపడే దశలో కూడా చేలను పైకిలేపి కట్టుకోవడం, నీటిని వేగంగా తొలగించడం తప్పనిసరి. ఇప్పటికే కోసి కుప్పలుగా ఉన్న ధాన్యాన్ని వర్షం నుండి రక్షించేందుకు బరకాలు కప్పాలి. రెండు మూడు రోజులు ఎండబెట్టే అవకాశం లేకపోతే, కుప్పల్లో మొలక రాకుండా, రంగు మారకుండా ప్రతి క్వింటాకు 1 కిలో ఉప్పు, 20 కిలోల పొడి ఊక కలపడం ద్వారా రక్షణ పొందవచ్చని మంత్రి అచ్చెన్నాయుడ సూచించారు.

# సత్యసాయి శత జయంతి వేడుకలు..

## ప్రభుత్వం నిర్వహిస్తే తప్పేంటి.. హైకోర్టు వార్నింగ్



**అనంతపురం :** పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దీన్ని వ్యతిరేకిస్తూ ఏపీ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. లౌకిక దేశంలో మతపరమైన వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంపై పటిషనర్ అభ్యంతరం తెలిపారు. అయితే సత్యసాయి ట్రస్ట్ చేసిన ప్రజా సేవలను పరిగణనలోకి తీసుకుని గౌరవించడంలో తప్పేముందని సూటిగా ప్రశ్నించింది. పిటిషన్‌ను వెనక్కి తీసుకోవాలని లేదంటే ఖర్చులు విధిస్తూ.. వ్యాజ్యాన్ని కొట్టివేస్తామని వార్నింగ్ ఇచ్చింది పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. నవంబరు 23న జరిగే ఈ వేడుకలకు హాజరు కావాలని.. ఇప్పటికే ప్రధాని మోదీ, తెలుగు రాష్ట్రాలతోపాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, మంత్రులకు.. శ్రీ సత్యసాయి ట్రస్ట్ సభ్యులు ఆహ్వానాలు అందజేశారు. ఈ మేరకు ప్రధాని మోదీ కూడా హాజరు కానున్నారు. అయితే ఈ ఉత్సవాలను రాష్ట్ర వేడుకగా నిర్వహించడంపై ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన భారత హేతువాద సంఘం అధ్యక్షుడు వెంకట సుబ్బయ్య అభ్యంతరం వ్యక్తం చేశారు. దీన్ని ఆపాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని (పిల్) దాఖలు చేశారు. ప్రభుత్వ నిధులను ఇలా మతపరమైన కార్యక్రమాలకు మళ్లించడానికి వీలు లేదంటూ ఆ పిటిషన్‌లో అభ్యంతరం తెలిపారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన హైకోర్టు పటిషనర్‌కు వార్నింగ్ ఇచ్చింది.సత్యసాయి శతజయంతి ఉత్సవాలను రాష్ట్రప్రభుత్వం అధికారిక వేడుకగా నిర్వహిస్తే తప్పేముందని భారత హేతువాద సంఘాన్ని హైకోర్టు సూటిగా ప్రశ్నించింది. సత్యసాయి ట్రస్ట్ ద్వారా మూడు జిల్లాలకు తాగునీరు అందించారని.. ఈ విషయం రాష్ట్రానికి వచ్చిన కొత్తలో తన సహచరుల ద్వారా తనకు తెలిసిందని జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ అన్నారు. అంతే కాకుండా ఆసుపత్రులు, విద్యాసంస్థలు సైతం స్థాపించి ప్రజలకు సేవ చేస్తున్నారని పిటిషనర్‌కు ఈ సందర్భంగా హైకోర్టు గుర్తుచేసింది. ఇలాంటి విశిష్ట వ్యక్తులను గౌరవించడంలో తప్పేముందంటూ వెంకట సుబ్బయ్యను సూటిగా ప్రశ్నించింది. తాను దాఖలు చేసిన పిల్‌ను వెంకట సుబ్బయ్య వెనక్కి తీసుకోవాలని ఆదేశించింది. లేకుంటే ఖర్చులు విధించి పిల్ కొట్టేస్తామని వార్నింగ్ ఇచ్చింది. నిజంగా ప్రజా ప్రయోజనం ఉన్న వ్యాజ్యాలపై దృష్టి సారించాలని హితవు పలికింది.విచారణ సందర్భంగా భారత హేతువాద సంఘం తరఫున వాదించిన న్యాయవాది జడ శ్రావణ్‌కుమార్.. లౌకిక రాజ్యంలో మతపరమైన కార్యక్రమానికి ప్రభుత్వ నిధులు వినియోగించడానికి వీలు లేదన్నారు. దీనికి ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది (ఎస్‌జీపీ) ఎస్ ప్రణతి కౌంటర్ వాదనలు వినిపించారు. వివిధరకాలుగా ప్రజా సేవ చేసిన 22 మంది వ్యక్తుల జయంతిని అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని కోర్టుకు నివేదించారు. సత్యసాయి నెలకొల్పిన ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో పలు సామాజిక సేవలు అందుతున్నాయని వెల్లడించారు. శ్రీసత్యసాయి సేవలను పరిగణనలోకి తీసుకొని జయంతిని అధికారికంగా నిర్వహించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. దీనిపై స్పందించిన న్యాయమార్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్.. సరైన అధ్యయనం చేయకుండా ప్రభుత్వం ఉత్తర్వులు ఎలా జారీ చేస్తుందని పిటిషనర్‌ను ప్రశ్నించారు.

# అన్న బాటలోనే షర్మిల



**విజయవాడ :** ఏపీలో రాజకీయాలు చాలా విచిత్రంగా నడుస్తున్నాయి. ఒకవైపు అధికారంలో ఉన్న కూటమి ప్రతిదాన్నీ వీలైనంత ఎక్కువ ప్రచారం చేస్తూ అనుక్షణం ప్రజల నాలుకలపై ఉండడానికి ప్రయత్నిస్తుంటే మరువైపు ప్రతిపక్ష పార్టీల అధినేతలు ఎక్కడో వెనకడుగు వేస్తున్నారు అనే అభిప్రాయం చాలా మందిలో ఉంది. దానికి తగ్గట్టే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కీలక సమయాల్లో ఏపీలో ఉండటం లేదన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వ్యక్తం అవుతుంటే ఇప్పుడాయన చెల్లెలు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూడా అదే బాటలో ఉంటున్నారు. రాజకీయాల్లో ఇది సరైన స్ట్రాటజీ కాదని నిపుణులు అంటున్నారు.2019 ఎన్నికలకు ముందు తాను "అమరావతిలోనే సొంత ఇల్లు కట్టుకున్నానని చంద్రబాబు ఆ సాహసం చేయడం లేదని" పదేపదే చెప్పుకున్న జగన్మోహన్ రెడ్డి 2024లో పార్టీ ఓడిపోయాక వీలైనంత ఎక్కువ సమయం బెంగుళూరులోనే ఉంటున్నారనే అభిప్రాయం సొంత పార్టీ నేతల నుంచే వ్యక్తం అవుతోంది. నేతలు ముఖ్యమైన విషయాలు ఆయనతో చర్చించాల్సిన అవసరం వచ్చినా లేక రాష్ట్రంలో ఏదైనా అవాంతరం వచ్చినా వెంటనే రియాక్ట్ అవ్వాల్సిన సమయాల్లో బెంగళూరులో ఉన్న జగన్మోహన్ రెడ్డి తాడేపల్లికి వచ్చే వరకు వాళ్లు వెయిట్ చేయాల్సి వస్తోంది. నిన్న మొన్నటి తుపాన్ సమయంలో కూడా అయన బెంగళూరులోనే ఉన్నారు. విజయవాడకు రావాల్సి ఉన్నా విమానాలు క్యాన్సిల్ కావడంతో ఆయన రాలేకపోయారు. దీన్ని ఆయన రాజకీయ ప్రత్యర్థులు విమర్శిస్తున్నారు. దీనివల్ల జగన్మోహన్ రెడ్డి ప్రజలకు, పార్టీ నేతలకు అందుబాటులో ఉండటం లేదని అభిప్రాయం ఎక్కువగా ప్రచారం అవుతోంది.

రాజకీయంగా అన్నతో విభేధించి సొంత దారిలో వెళుతున్న షర్మిల నివాసం విషయంలో మాత్రం అన్న బాటలోనే వెళుతోందన్న అభిప్రాయం జనాల్లో ఉంది. నిజానికి ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్న ఆమెకు సొంత పార్టీ నుంచే చాలా విమర్శలు వస్తున్నాయి. పార్టీలో అసమ్మతిని సానుకూలం చేసుకోవాల్సిన అవసరం ఆమెకు ఉంది. తుపాను లాంటి విపత్కర పరిస్థితుల్లో అధికారంలో ఉన్నా లేకపోయినా రాజకీయ పార్టీల అధినేతలు ప్రజలకు నేతలకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉంది. దానివల్ల క్షేత్రస్థాయిలో పార్టీ నేతలకు ఒక భరోసా ఉండడంతోపాటు సమన్వయంతో పని చేసే అవకాశం ఉంటుంది. కానీ షర్మిల వీలైనంత ఎక్కువగా హైదరాబాదులో ఉండడానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. విజయవాడ సమీపంలో ఇల్లు కొన్నారన్న ప్రచారం జరిగినా ఆమె ఇంతవరకు అక్కడకు వెళ్ళింది లేదు. ఆమె కుటుంబ వ్యవహారాల రీత్యా ఎక్కువగా విదేశాల్లో ఉన్న పిల్లల దగ్గరకు వెళుతున్నారు. మరోవైపు వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసుడిగా తన కుమారుడిని ప్రొజెక్ట్ చేసే ప్రయత్నాలూ చేస్తున్నారు. ఇలాంటి కీలక బాధ్యతలు ఎత్తుకున్న షర్మిల తాను ఆంధ్రప్రదేశ్‌లో ఉండాల్సిన అవసరం చాలా ఎక్కువగా ఉంది. కానీ ఎందుకో మరి ఆమె ఇక్కడ నివాసం ఉండడం లేదు. ఇది రాజకీయంగా చాలా రాంగ్ స్ట్రేటజీ అని విశ్లేషకులు చెప్తున్నారు. ఇలాంటి విషయాల్లో కూటమి చాలా వేగంగా దూసుకుపోతోంది. అది తుపాను అయినా వరదైనా ప్రచారంలో మాత్రం ఏ లోటూ రానీయదు. కొన్నిసార్లు ఈ ప్రచారం ఒక హద్దు దాటిందని, అతివృష్టి చేస్తున్నారని ట్రోల్స్ వస్తున్నా అనుక్షణం ప్రజల దృష్టిలో ఉండడానికి కూటమి ప్రయత్నిస్తోంది. ఈ ప్రచారంతో పోటీ పడడం మాట ఎలా ఉన్నా ముందు సొంత పార్టీ నేతలకు అందుబాటులో ఉండడానికి జూ జగన్, షర్మిల లాంటి నేతలు స్థానికంగా ఎక్కువగా ఉండడానికి ప్రాధాన్యత ఇస్తే బాగుంటుందని అనువజ్ఞులు చెబుతున్నారు. కమ్యూనిస్టు నేతలు కూడా ఇప్పటికే వరద ప్రాంతాల్లో పర్యటించి వచ్చిన పరిస్థితుల్లో దివంగత ముఖ్యమంత్రి పిల్లలు, రెండు వేరు వేరు పార్టీలకు అధినేతలు ఇలాంటి విషయాల్లో వెనుక పడడం రాంగ్ స్ట్రాటజీ అనే అభిప్రాయం చాలా మందిలో ఉన్న మాట వాస్తవం. మరి ఇప్పటికైనా జగన్, షర్మిల ఆ దిశగా ఆలోచిస్తారేమో చూడాలి.

## క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలి డీఎస్పీ రవిచంద్ర

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం, రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):







జంగారెడ్డిగూడెంక్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకోవాలని జంగారెడ్డిగూడెం డిఎస్పి రవిచంద్ర సూచించారు. శుక్రవారం స్థానిక విద్య వికాస్ విద్యాసంస్థల ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ వైద్య శిబిరాన్ని డిఎస్పి ప్రారంభించారు. హైదరాబాద్ కు చెందిన బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ సౌజన్యంతో జంగారెడ్డిగూడెం ఏజెన్సీ లైన్స్ క్లబ్ మరియు విద్యా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో క్యాన్సర్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. క్లబ్ అధ్యక్షులు దాసరి శేషు కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్పి రవిచంద్ర మాట్లాడుతూ క్యాన్సర్ను సకాలంలో గుర్తిస్తే ఆ వ్యాధి బారి నుంచి బయటపడవచ్చు అన్నారు. తగిన సమయంలో వ్యాధి నిర్ధారణ చేయకపోవడం వల్ల ఇది ప్రాణాంతకంగా మారుతుందన్నారు. వెనుకబడిన ఏజెన్సీ మెట్ట ప్రాంతాల్లో క్యాన్సర్ పై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాన్ని చేపట్టిన జంగారెడ్డిగూడెం లైన్స్ క్లబ్ మరియు విద్యా వికాస్ విద్యాసంస్థల యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 200 మందికి పైగా రోగులను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్పర్సన్ రత్నకుమారి, జోన్ చైర్పర్సన్ హనుమంతరావు, జిల్లా క్యాబినెట్ మెంబర్ అట్లూరి సురేష్, మాజీ జోన్ చైర్ పర్సన్ లు మద్దిపాటి నాగేశ్వరరావు, పంతగాని వెంకన్న, కొండపల్లి పండు, గోరంట్ల విజయరామరాజు కాకర్ల వీరభద్రరావు భవిరిశెట్టి మురళీకృష్ణ. మేడిచర్ల రవి ఖండవల్లి ఆశీర్వాదం కొండేపాడి రామకృష్ణ, విద్య వికాస్ విద్యాసంస్థల అధినేత శ్రీనివాసరావు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి, వైద్యులు, తమ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా, గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారి షెడ్యూల్

పిడుగురాళ్ల టౌన్, రిపోర్టర్ శ్రీనివాసరావు(శుభోదయం న్యూస్):



వారం: శనివారం తేదీ : 01–11–2025 ఉదయం 09:30 గంటలకు దాచేపల్లి మండలం పొందుగుల గ్రామం నందు పింఛన్ లబ్దిదారులకు "ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ" కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు పాల్గొంటారు.ఉదయం 10:00 గంటలకు దాచేపల్లి టౌన్ లోని ఆర్ అండ్ బి బంగ్లాకు విచ్చేస్తారు. ఉదయం 10:30 గంటలకు దాచేపల్లి టౌన్ లోని, నారాయణ పురం అలంకార్ థియేటర్ రోడ్డు నందు "కావ్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నూతన హాస్పిటల్ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమంలో" పాల్గొంటారు.మధ్యాహ్నం 12:00 గంటలకు దాచేపల్లి టౌన్ లోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ప్రెస్ మీట్ లో పాల్గొంటారు.మధ్యాహ్నం 01:00 గంటకు దాచేపల్లి టౌన్ లోని రంగనాయక స్వామి దేవస్థానం నందు శ్రీ అయ్యప్ప స్వామి మహాసద్ది(ద్వితీయ వార్షికోత్సవం) సందర్భంగా అయ్యప్ప స్వాములు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం మహాసద్ది కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 02:00 గంటలకు గురజాల మండలం, మాడుగుల గ్రామం నందు ఇటీవల మరణించిన నాగెండ్ల రామయ్య (ఐటీ ఉద్యోగి నాగెండ్ల నాగేశ్వరావు గారి తండ్రి గారు) గారి నివాసానికి గురజాల శాసనసభ్యులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు విచ్చేసి, వారి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారు

## రాజధాని నిర్మాణ పనులు చకచకా జరగాలి

-మొదటిపేజీ తరువాయి

రైతులకు రిటర్నబుల్ ప్లాట్లను రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉందని.. ఇవి కూడా చిన్నపాటి సాంకేతిక, రైతుల వ్యక్తిగత అంశాల కారణంగా పెండింగులో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. తాను కూడా త్వరలోనే రాజధాని రైతులతో సమావేశమవుతానని ముఖ్యమంత్రి తెలిపారు. రాజధానిలో నిర్మాణాలకు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నామో..గ్రీనరీ, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానుల గార్డెనింగ్, బ్యూటిఫికేషన్ వంటి వాటిల్లో ఎలాంటి రాజీపడొద్దని సూచించారు. ఇక ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్లో ఉండేలా చూడాలని ఆయా సంస్థల ప్రతినిధులను కోరాలని అధికారులకు సూచించారు. అమరావతికి వరల్డ్ క్లాస్ సిటీ లుక్ రావాలంటే హైరెయిజ్ బిల్డింగులు ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఫైనాన్స్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చర్యలు తప్పవు..

-మొదటిపేజీ తరువాయి

పలు కీలక అంశాలపై అధినేత చర్చించారు. అనంతరం పార్టీ నేతలతో తిరువూరు విభేదాల గురించి మాట్లాడారు. ఈ నేపథ్యంలో తిరువూరు వివాదాన్ని పార్టీ క్రమశిక్షణ కమిటీకి అప్పగించారు సీఎం చంద్రబాబు.

**వైసీపీ ఫేక్ ప్రచారంపై...**

ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే కొలికపుడి శ్రీనివాసరావులని పిలిపించి మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇరువురు అభిప్రాయాలను ఓ లేఖ రూపంలో తనకు ఇవ్వాలని ఆదేశించారు. తాను లండన్ పర్యటన నుంచి వచ్చిన తర్వాత ఇరువురిని పిలిపించి మాట్లాడుతానని అధినేత స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వైసీపీ నెగెటివ్, ఫేక్ ప్రచారం చేస్తోందని చంద్రబాబు దృష్టికి పార్టీ నేతలు తీసుకువచ్చారు. ఈ విషయంపై నిజాలు ఏమిటో ప్రజలకు టీడీపీ శ్రేణులు వివరించాలని చెప్పారు. అవసరమైతే సోషల్ మీడియాలో ఈ విషయంలో అవగాహన ఉన్నవారిని తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. అయితే, వచ్చే వారం తర్వాత నుంచి వారంలో ఒకరోజు మొత్తం టీడీపీ కేంద్ర కార్యాలయంలోనే ఉండాలని నిర్ణయం తీసుకున్నారు సీఎం చంద్రబాబు.

**అప్పుడే టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీల నియామకం..**

కొంతమంది టీడీపీ ఎమ్మెల్యేలు సీఎంఆర్ఎఫ్ లేఖలు ఇవ్వడం లేదని సీఎంకు పార్టీ కేంద్ర కార్యాలయం సిబ్బంది చెప్పారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరో తనకు వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు సీఎం. అంత సమయం లేకుండా ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఆ ఎమ్మెల్యేల జాబితా తయారు చేసి తనకు టెలికాన్ఫరెన్స్‌లో అందరిని కలపాలని ఆజ్ఞాపించారు. తన లండన్ పర్యటన ముగించుకొని వచ్చిన వెంటనే టీడీపీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర కమిటీలను నియమిస్తామని చెప్పుకొచ్చారు. జాబితాలు సిద్ధంగా ఉన్నాయని, వాటిని తీసుకొని రావాలని టీడీపీ ఏపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ విషయంపై తాను ఒక గంట సమయం కేటాయిస్తే చాలని చెప్పుకొచ్చారు. మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాలకు ఎమ్మెల్యేలు నవంబరు 2వ తేదీన మళ్లీ వెళ్లాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. పంటల నష్టం అంచనా సరిగా జరిగిందా..? ..లేదా..? అనే అంశంపై టీడీపీ నేతలు అధ్యయనం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

# భూ ఆక్రమణల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి సిపిఐ మండల కార్యదర్శి పెద్దల్లపల్లి ప్రభాకర్

బద్వేల్ నియోజకవర్గం, రిపోర్టర్ శివారెడ్డి(శుభోదయం న్యూస్):

2007 సంవత్సరం నుండి నేటి వరకు జరిగిన భూ ఆక్రమణలపై విచారణ చేస్తున్న రెవెన్యూ అధికారులు పారదర్శకంగా విచారణ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి పెదుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ....... బ్రహ్మంగారి మఠం మండలంలో ఏళ్ల తరబడి పేరుకుపోయిన భూకబ్జాలను, భూ ఆక్రమణలను విచారణ చేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని స్థానిక మైదుకూరు శాసనసభ్యులు తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమే. దీనినీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల సమితి స్వాగతిస్తుంది. అయితే బ్రహ్మంగారి మఠం మండలంలో ఏదైతే విచారణకు ఆదేశించిన పేర్లలో 70% ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలవే అని ఆయన అన్నారు. అయితే ఇందులో దళితుల పేరా భూ ఆక్రమణదారులు ఆక్రమించారా? లేదంటే దళితులే ఇంత చేశారా అనేది అర్థం కాని ప్రశ్నగా మారిందని ఆయన పేర్కొన్నారు. బ్రహ్మంగారి మఠం మండలంలో ఎవరైతే బడా రాజకీయ నాయకులు, అగ్రవర్ణ నాయకులు అధిక సంఖ్యలో భూకబ్జాలకు పాల్పడ్డారని, అదేవిధంగా ఒక్కో గ్రామపంచాయతీలో 200 నుండి 300 ఎకరాలు భూ ఆక్రమణ జరిగిందని గ్రామపంచాయతీకి సంబంధం లేని వ్యక్తుల పేరా భూములు ఆన్లైన్ అయి ఉన్నాయని, ఇలాంటివి మండలం మొత్తం మీద దాదాపు పదివేల ఎకరాలు ఉంటుందని కేవలం 4,846 ఎకరాలు మాత్రమే విచారణకు ఆదేశించారని, మిగతా భూములు అన్ని కూడా కబ్జా దారుల చేతుల్లో బడా రాజకీయ నాయకుల చేతుల్లో బంధీలుగా ఉన్నాయని, దళితులకు అసైన్మెంట్లో పాసైన భూములు కూడా హద్దులు చూపడానికి రెవెన్యూ అధికారులు ముందుకు రాలేకపోతు న్నారని దీనికి కారణం రాజకీయ ఒత్తిళ్లు మరియు భూకబ్జాదారుల చేతుల్లో రెవెన్యూ అధికారులు బలవడమే దీనికి ఉదాహరణ. 2007 నుంచి 2024 వరకు కొన్ని వందల ఎకరాలు దొంగ డిఫారాలు మరియు దొంగ పాసుబుక్కులు సృష్టించి ఆన్లైన్ చేపించిన ఘనత బ్రహ్మంగారిమఠం రెవిన్యూ అధికారులకే దక్కుతుందని, దీనిపైన ఎంతమంది ఎమ్మెల్యేలు, అధికారులు




మారిన చర్యలు తీసుకోలేకపోయారని, ఈ భూకబ్జాలపైన మైదుకూరు శాసనసభ్యులు తీసుకున్న నిర్ణయాన్ని భారత కమ్యూనిస్టు పార్టీగా స్వీకరిస్తున్నాం, అయితే మండల మొత్తం మీద ప్రతి ఎకరాపై విచారణ జరిపి భూఆక్రమణదారుల్లో బందీగా ఉన్న వంకలు, వాగులు, అసైన్డ్, దేవాదాయ, ఇనాం, ప్రభుత్వ భూములు అన్నీ కూడా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల్లోని పేదలకు ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల సాగుభూమి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ భూ విచారణకు బద్వేలు ఆర్డీవో ఆరు కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది. ఒక్కో గ్రామ పంచాయతీకి ఒక్కో కమిటీని పంపడం జరిగింది. ఆ కమిటీ గ్రామపంచాయతీలో ఉన్న ప్రతి సర్వే నెంబరును క్షుణ్ణంగా పరిశీలించి ఆక్రమణకు గురైన భూములను స్వాధీనపరుచుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు చేజర్ల రవి, నాగిపోగు రాజన్న, పెద్దలపల్లి మల్లేష్ లు పాల్గొన్నారు.

# పీపీపీని అడ్డుకునేందుకు ప్రజా ఉద్యమం ప్రారంభించాలి





**డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఎస్ఈసీ సభ్యులు కోట్ల హర్షవర్ధన్ పిలుపు**

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్)

సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో కోటి సంతకాల సేకరణ ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ప్రైవేటు భాగస్వామ్యం(పీపీపీ) విధానాన్ని అడ్డుకునేందుకు అన్ని వర్గాల ప్రజలను చైతన్యవంతం చేద్దామని వైఎస్ఆర్సీపీ కోడుమూరు ఇన్చార్జ్ డాక్టర్ ఆదిమూలపు సతీష్, ఎస్ఈసీ సభ్యుడు కోట్ల హర్షవర్ధన్ పిలుపునిచ్చారు. సి.బెళగల్ మండలం పోలకల్ గ్రామంలో శుక్రవారం సి బెళగల్ మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పోలకల్ ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రచ్చబండ–కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుడా మాజీ చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ (ఎస్ఈసీ) సభ్యులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ..మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంశంపై వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సంతకాల సేకరణ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్ర మంలో స్వచ్ఛందంగా పాల్గొని ప్రభుత్వంపై తమ నిరసన తెలియజేస్తున్నారన్నారు. నవంబర్ 11న నిర్వహించే కోడుమూరు నియోజ వర్గ కేంద్రంలో ప్రజా ఉద్యమంలో పార్టీలకు సంబంధం లేకుండా ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.వైద్యం ఊపిరి తీస్తున్నారు: డాక్టర్ ఆదిమూలపు సతీష్ కూటమి ప్రభుత్వనిర్ణయాలతో రాష్ట్రంలో వైద్య రంగం ఊపిరి తీస్తున్నారని వైఎస్ఆర్సీపీ కోడుమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ అన్నారు. రాష్ట్రంలో వైద్యాన్ని అమ్ముకునేలా చంద్రబాబు పాలన ఉందని మండిపడ్డారు. ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వైద్య కళాశాలలను చంద్రబాబు ప్రైవేటుపరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. అడ్రస్ లేని కంపెనీలకు విలువైన భూములను కట్టబెడుతున్నారని విమర్శించారు.ఇప్పటికే పీహెచ్‌సీ వైద్యుల సమ్మెతో గ్రామాల్లో ప్రజలకు వైద్య సేవలు బంద్ అయ్యాయని, ఆరోగ్యశ్రీ సేవల నిలిపివేతతో కార్పొరేట్ ఆస్పత్రుల్లో పేదలకు వైద్యం అందకుండా పోయిందన్నారు. రాష్ట్రంలో మెడికల్ ఎమర్జెన్సీ నడుస్తోందన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా తాము చేస్తున్న పోరాటానికి ఇతర పార్టీలు కూడా మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అందరం కలిసికట్టుగా పని చేద్దాం. మాజీ ఎమ్మెల్యే మణిగాంధీ నియోజవర్గంలోని నాయకులు, కార్యకర్తలు అందరం కలిసికట్టుగా వైఎస్ఆర్సిపి పార్టీని బలోపేతం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మునెప్ప, కోడుమూరు నియోజకవర్గ రైతు విభాగం అధ్యక్షులు నరసింహులు, డాక్టర్స్ అధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్ హరోన్, బూత్ కమిటీ జిల్లా కార్యదర్శి తులసి రెడ్డి, యువజన విభాగం జిల్లా కార్యదర్శి పులి రాజు, సి బెళ గల్ మండలం ట్రెజరర్ వెంకటేష్, మాజీ సర్పంచ్ చంటన్న, రామచంద్రారెడ్డి, కర్ణాకర్ రెడ్డి, రామాంజనేయులు, సి బెళ గల్ మండల ఆర్ టి ఐ విభాగం అధ్యక్షులు నాగేష్, ఎస్ సీ సెల్ అధ్యక్షులు బొజ్జన్న, మండల కార్యదర్శి శేఖర్, వైఎస్ఆర్ సీపీ మండల ఉపాధ్యక్షులు మహానంది, బాలరాజు దామోదర్ నాయుడు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత వరి పొలాలను పరిశీలించిన చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం మండలం(శుభోదయం న్యూస్):

పేరంపేట తుఫాను ప్రభావంతో నష్టం వాటిల్లిన వరి పంట పొలాలను పరిశీలించేందుకు ఎమ్మెల్యే రోషన్ కుమార్ శుక్రవారం పేరంపేట గ్రామాన్ని సందర్శించారు. ఎమ్మెల్యే తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక రైతులు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.మొంథా తుఫాను ప్రభావం తో వరి పంటలు నేలకొరిగిన పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్, రైతులతో మాట్లాడి వారి నష్టాన్ని అర్థం చేసుకున్నారు. పంట నష్టాలను వాటి తీవ్రతను బట్టి అంచనా వేయాలని, నష్టపరిహార ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, “ప్రకృతి విపత్తుల కారణంగా నష్టపోయిన ప్రతి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని. న్యాయమైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అంతేకాకుండా తుఫాను ప్రభావాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం ఎటువంటి ప్రాణ నష్టం లేకుండా కాపాడుకోగలిగామని మొంథా తుఫాను ఎదుర్కోవడంలో ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, అన్ని జిల్లాల కలెక్టర్లతో ప్రతిరోజు టెలి కాన్ఫరెన్స్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయడంతో నష్టపరిహారాన్ని తగ్గించుకోగలిగామని. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దాసరి శ్యామ్ చంద్ర శేష, పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్, రావూరి కృష్ణ, పరిమి సత్తిపండు, పేరంపేట టిడిపి





నాయకులు గోలి రామకృష్ణారెడ్డి, పంచాయతీ ప్రెసిడెంట్ పంపన పాపయ్య, ఏఎంసి డైరెక్టర్ ఇంద్రాణి పద్మ, తో పాటు అగ్రికల్చర్ రెవెన్యూ అధికారులతో పాటు కూటమి నాయకులతో పాల్గొన్నారు.

## నిత్య పూజ కోనకు బస్సు సౌకర్యం ఏర్పాటుకు వినతి. ఇంచార్జ్ ఏవో శ్రీధర్

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



మండల విలేకరి జాకీర్ హుస్సేన్లంక మల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర కోనకు బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎండోమెంట్ ఈవో శ్రీధర్, శుక్రవారం కడపలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ కు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా నిత్య పూజేశ్వర కోన ఇన్చార్జి ఈవో శ్రీధర్ మాట్లాడుతూ మండలంలోని వంతాటిపల్లి గ్రామం లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజేశ్వర కోనకు ప్రతి సోమవారం మరియు కార్తీక మాసంలో వచ్చే శివ భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని వినతి పత్రం సమర్పించామని ప్రతి సోమవారం కడప పాత బస్టాండ్ నుండి ఉదయం బయలుదేరుతుందని అలాగే కార్తీక మాసంలో బస్సు సౌకర్యం ఏర్పాటుకు ఆర్టీసీ అధికారులు అంగీకరించారని ఇంచార్జ్ ఏవో శ్రీధర్ తెలిపారు ఆర్టీసీ అధికారులకు ఆలయ చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి, కమాండెంట్ కె ఆనంద్ రెడ్డి

సిద్ధవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి 11వ పోలీస్ పటాలయం కమాండెంట్ కె ఆనంద రెడ్డి తెలిపారు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బెటాలియన్ లోని కళ్యాణమండపము నందు బ్లడ్ డొనేషన్ క్యాంపు మరియు ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు కార్యక్రమానికి, డాక్టర్ నవీద్ అహ్మద్ డాక్టర్ రామనాథం డాక్టర్ జయ ప్రకాష్ డాక్టర్ ప్రబంజ ప్రభంజన్ డాక్టర్ శ్రావిక హాజరు అయ్యి వారియొక్క సేవలను అందించారు మెడికల్ క్యాంపు నందు దాదాపు 273 మంది వరకు ఆఫీసర్స్, మెన్ యొక్క కుటుంబ సభ్యులు మరియు బెటాలియన్ చుట్టూ పక్కల గామ ప్రజలకి చిన్నపిల్లకు, వృద్ధులకు మరియు వచ్చిన వారందరికీ వైద్య పరీక్షలుచేసి ఉచిత మందులు పంపిణి చేసారు అలాగే బ్లడ్ డొనేషన్ కార్యక్రమం జరిగినది ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది 19 మంది బ్లడ్ ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ డి.ఎస్.పి శ్రీ కె వెంకట రెడ్డి యూనిట్ మెడికల్ ఆఫీసర్ శ్రీమతి దివ్య రాణి ఆర్ఐ లు ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐ లు మరియు సిబ్బంది యూనిట్ హాస్పిటల్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కనిగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు.

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు మండలం దూబగుంట పంచాయతీ గ్రామంలో మొంథా తుఫాన్ నేపథ్యంలో కనిగిరి వ్యవసాయ కమిటీ చైర్మన్ యారవ రమా శ్రీనివాసులు వారి చేతుల మీదుగా పునరావాస కేంద్రంలో కుటుంబాలకు మండల తహసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు ఆయన మాట్లాడుతూ నిర్వాసితులకు ఒక వ్యక్తికి వెయ్యి రూపాయలు ఇద్దరికీ 2000 కుటుంబానికి 3000.రూపాయలు 25 కేజీలు బియ్యం ఒక కేజీ చక్కెర ఒక కేజీ కందిపప్పు ఒక కేజీ వంటనూనె ఒక కేజీ ఆలుగడ్డ పునరావాస కేంద్రంలో కుటుంబాలకు నిత్యావసర సరుకులు ఏడి మార్కెటింగ్ .డి ఎం సి. అందించడం జరిగింది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో దోబాగుంట్ల గ్రామ కమిటీ అధ్యక్షులు దండే శంకర్ పామూరు పట్టణ అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు దోబగుంట్ల పంచాయితీ తెలుగు రైతు అధ్యక్షులు ఉడుముల ప్రభాకర్ రెడ్డి ప్రముఖ టిడిపి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## తమ్ముడుతో పెళ్లి బావగారుతో కాపురం చేయమన్న అత్తమామలు

ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం రిపోర్టర్ కిషోర్ బాబు(శుభోదయం న్యూస్):



జంగారెడ్డిగూడెంలో అమానుష ఘటన చోటు చేసుకొంది.బావగారితో పడుకొని సుఖ పెట్టాలని వివాహితకు అత్తమామలు బలవంతం చేసి గృహ నిర్బంధం చేశారు. దానిని వ్యతిరేకించడంతో గత 10 రోజుల నుండి సంవత్సరం బాలుడి తో నిర్బంధం చేశారు. పోలవరం కి చెందిన అమృతవల్లి కి జంగారెడ్డిగూడెం కి చెందిన రంజిత్ కుమార్ కి 22 నెలల క్రితం వివాహం అయింది. రంజిత్ కుమార్ ను దాచేసి బావగారిని సుఖ పెట్టీ మరొక వారసుడికి జన్మనివ్వాలని అత్తమామలు, తోడి కోడలు అమృతవల్లి నీ గృహ నిర్బంధం చేశారు. అమృతవల్లి నీ బంధించిన గదికి కరెంట్ , బాత్రూమ్, త్రాగు నీరు , తిండి లేకుండా చేశారు. బావగారు లేకపోతే మామగారి నీ సుఖ పెట్టాలని అత్త , తోడి కోడళ్ళు బలవతం చేశారని ఆరోపించారు. సమాచారం అందుకున్న హ్యూమన్ రైట్స్ స్టేట్ వైస్ చైర్ పర్సన్ మండెం లక్ష్మీ , సభ్యులు బాధితురాలికి మద్దతు తెలుపుతూ ఇంటి ముందు టెంట్ వేసి నిరసన తెలిపారు.కుటుంబ సభ్యులను జంగారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ కి తరలించి విచారణ చేపట్టారు.

# వేద పండితుల మంత్రోచ్ఛారణతో రాజగోపురంపై కలశ ప్రతిష్టాపన





గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం వేద పండితుల మధ్య అశేష భక్త బత్తాదుల మధ్య రాజగోపురంపై కలశ ప్రతిష్ట వైభవంగా జరిగింది శుక్రవారం తెల్లవారుజాము నుంచి శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఇందులో భాగంగా వేదశాలలో వేద పండితులు హోమాన్ని నిర్వహించారు ఈ హోమ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తో పాటు గుమ్మనూరు నారాయణస్వామి, శ్రీనివాసులు, ఎమ్మెల్యే కుమారుడు గుమ్మనూరు ఈశ్వర్, ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ, శాసనసభ్యులు పరిటాల సునీత, అల్యూమినేని సురేంద్రబాబు అల్మినేని సురేంద్రబాబు, కాల్వ శ్రీనివాసులు, బండారు శ్రావణి,పల్లె సింధూర రెడ్డి ఆలయ డిప్యూటీ కమిషనర్ విజయ రాజు, ఆలయ ధర్మకర్త సుగుణమ్మ, పలువురు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తో పాటు అశేష భక్త సందోహం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# స్వాతంత్ర రాజసంస్థానాలను దేశంలో విలీనం చేయుటలో వల్లభాయ్ పటేల్ పాత్ర మరువలేనిది

గుంతకల్లు, ప్రతినిధి పల్లె రామాంజనేయులు (శుభోదయం న్యూస్):

దేశ మొదటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు మరువలేని అని ఎస్కేపి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ లక్ష్మయ్య కొనియాడారు శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కళాశాలలో ఆయన చిత్రపటానికి ప్రిన్సిపాల్ లక్ష్మితో పాటు అధ్యాపకులు విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మయ్య మాట్లాడుతూస్వాతంత్రం వచ్చిన తర్వాత కొన్ని రాజ్య సంస్థానాలు భారతదేశంలో విలీనం కాకుండా తాము స్వాతంత్రంగా ఉంటామంటూ తమకు భారతదేశంతో ఎటువంటి సంబంధం లేదంటూ సవాలు విసిరిన రాజసంస్థానాలను సర్దార్ వల్లభాయ్ పటేల్ హోం మంత్రిగా ఉంటూ సైనిక చర్యతో వాటిని స్వాధీనం చేసుకుని దేశంలో విలీనం చేశారు ఈ కార్యక్రమానికి సుబేదార్ కైలాష్ బంకర్ సుబేదార్ రాజేష్ సింగ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, అఖండత పరిరక్షణలో యువత పాత్ర పై స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా రాజనీతి శాస్త్ర విభాగాధిపతి ఎస్. దేవి చైతన్య మాట్లాడుతూ




" ఏక్ భారత్ – ఆత్మ నిర్భర్ భారత్ " అనే అంశంపై వివరించారు. దేశ అభివృద్ధి, స్వావలంబన లో యువత పాత్రను ఆమె ప్రాధాన్యతగా వివరించారు. విద్యార్థులు మరియు అధ్యాపకులు జాతీయ ఐక్యత ప్రమాణం చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు యూనిటీ రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్. సి. బాలకృష్ణ, డాక్టర్. కే.గోపి నాయక్, న్. నారాయణ, ఏ.మరిస్వామి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని భారతరత్న ఇందిరాగాంధీ 41వ వర్ధంతి వేడుక

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా అలీనోద్యమ నాయకురాలు, భారతరత్న , మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41 వ వర్ధంతి ఏలూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు శ్రీ రాజనాల రామ్మోహనరావు ఆధ్వర్యం లో ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరాగాంధీ దేశం లో పేదరిక నిర్మూలన కార్యక్రమం లో భాగంగా రోటీ కపడా మకాన్ అనే నినాదం తో పేదలందరికీ తిండి కి దుస్తులకు ఇంటి కి కొరత లేకుండా వివిధ కార్యక్రమాలు చేసారు, అందులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కల్పించారని, బ్యాంకు లను జాతీయం చేసి అందరకి అందుబాటులోకి తెచ్చారని, దాయాది దేశం చేసే కుట్రలను విజయవంతంగా తిప్పి కొట్టి దేశ ప్రతిష్ఠను పెంచిన గొప్ప ధీశాలి అని, ఆవిడ చివరి రక్తంబొట్టు వరకు దేశ క్షేమం కొరకు పాటుపడి ప్రాణ త్యాగం చేసిన గొప్ప నాయకురాలని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనం గా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో చక్కా గుప్తా, ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ, తాళ్లూరి చక్రవర్తి, అల్తాఫ్, కొమ్మన సాంబశివరావు, దండుబోయిన చంద్రశేఖర్, వల్లకవి శ్రీనివాసరావు,మూర్తి, ప్రసాద్, నాగేంద్ర, వెంకన్న, సేవాదళ్ సుబ్బారావు,మూర్తి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతలపూడి కాంగ్రెస్ పార్టీ ఆఫీసు నందు ఇందిరా గాంధీ వర్ధంతి వేడుక కార్యక్రమం జరిగింది

ఏలూరు జిల్లా, ప్రతినిధి ప్రసాద్ (శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లాలో భారతదేశ తొలి మహిళా ప్రధానిగా మరియు బంగ్లాదేశ్ విముక్తి నుండి హరితి విప్లవానికి నాంది పలికే వరకు తిరుగులేని దృక్పథాన్ని స్మరించుకుంటూ ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలతో సత్కారం చేశారు. అనేక తిరుగులేని విజయాలను సాధిస్తూ, అనేక ముఖ్యమైన మంత్రి పదవులు పొందిన వ్యక్తిగా మరియు దేశానికి అత్యున్నతమైన మహిళా శక్తిగా ఎదిగిన ఘన చరిత్ర కలిగిన వారు ఇందిరా గాంధీ అని సంభోధించారు. అలాగే సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత తొలి ప్రధానమంత్రిగా మరియు హోం మంత్రిగా పనిచేసిన ఘనత సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు దక్కిందని, ఎన్నో సంస్కరణలతో దేశానికి సేవ చేశారని కొనియాడారు. అందుకు చిహ్నంగా ప్రపంచంలో అతి ఎత్తైన పటేల్ గారి విగ్రహాన్ని గుజరాత్‌లో స్థాపించారని, ఆయన మరణానంతరం 1997లో భారతరత్నతో ప్రభుత్వం సత్కరించినట్లు తెలిపారు. ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమంలో మండల అధ్యక్షులు జగ్గవరపు పెద్ద కోటిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు విసంపల్లి సుందర్ రావు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ జగ్గవరపు సుభాష్ చంద్రబోస్ రెడ్డి, జిల్లా సెక్రటరీ సుబ్బారావు, జిల్లా జాయింట్ సెక్రటరీ టి.రమేష్, జిల్లా జాయింట్ సెక్రటరీ జి.మురళి, మండలం టౌన్ ప్రెసిడెంట్ సుందరం, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికులంతా ఐక్యంగా ఉండాలి సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు ఆంజనేయరాజు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలో దేశంలో కార్మిక రంగాల నిర్మాణానికి దిశా నిర్దేశం చేసింది ఏఐటీయూసీ అని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు పేర్కొన్నారు. స్థానిక ప్రధాన రహదారిపై ఉన్న వినాయకుని ఆలయం వద్ద ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు వెలగల నాని అధ్యక్షతన ఏఐటీయూసీ 106వ ఆవిర్భవ దినోత్సవ వేడుకను ముఠా కార్మికుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయరాజు మాట్లాడుతూ కార్మికుల పక్షాన ఏఐటీయూసీ నిరంతరం అనేక పోరాటాలు కొనసాగి ంచిందని అన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి, నినాదాలు పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయక కార్యదర్శి లక్క లక్ష్మణరావు, ఏ ఐ టి యు సి ఉపాధ్యక్షుడు బొబ్బర చిట్టిబాబు, పులపాకుల దుర్గారావు, ఎస్ గిరి, కే నాగరాజు, డి వరప్రసాద్, ఏ రాజశేఖర్, వెలగల రామారావు, మట్టా రామకృష్ణ, రాంబాబు, ముప్పిడి అశోక్, తోర్లపాటి అర్జున్, అయినపర్తి మహేష్, బొబ్బర రాము, ముప్పిడి గంగాధర రావు, గనియ్య, బొబ్బర రమేష్, శివ, పూసల మోజేష్, తదితరులు పాల్గొన్నారు.



## గత మూడు రోజుల నుంచి తుఫాన్ బాధితులకు మా వంతు సహాయ సహకారాలు బిసి నాయకులు

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



నియోజకవర్గ ంలో గత మూడు రోజుల నుంచి తుఫాన్ బాధితులకు మా వంతుగా మేము సహాయ సహకారాలు అందజేశామని బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఉప్పాల మురళి గౌడ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల పట్టణంలో కొన్నిచోట్ల బీసీలు సహాయ సహకారాలు అందించడం అదేవిధంగా షెల్టర్ లేని వారికి వారి వారి షాపుల్లో షెల్టర్ ఇవ్వటం చాలా సంతోషదాయకం అన్నారు మనకున్న దాంట్లో సాటివారికి సహాయపడితే అందులో ఉండే ఆనందమే వేరు అన్నారు అదేవిధంగా అధికారులు నాయకులు ముందుగా స్పందించడం సంతోషదాయకం అన్నారు సోషల్ సర్వీస్ చేసే ప్రజా సంఘ నాయకులకు తుఫాన్ బాధితులను ఆదరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ బడుగు బలహీన వర్గాల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు,

## సేవా కార్యక్రమాలతో దూసుకుపోతున్న సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ,సాదు

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



బాపట్ల పట్టణంలోని హనుమంతరావు కాలనీ నుంచి హైవే కి వెళ్లే మార్గం రోడ్డులో నివసిస్తున్న పేదలైనటువంటి వారు తుఫాను విపత్తు కారణంగా నిస్సహాయ స్థితిలో ఉన్న పేదలను గమనించి వెంటనే వారికి కావలసిన బియ్యం నిత్యవసర సరుకులు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది, వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాభావం కలిగి ఉండాలని లేనివారికి సహాయం చేయడంలోనే అసలైన తృప్తి ఉంటుందని అందరూ కలిసికట్టుగా ఇటువంటి విపత్తులలో సహాయ సహకారాలు చేయగలిగితే ఏ పేదవాడి కడుపులో ఆకలి చూడవలసిన అవసరం లేదన్నారు ఇలాంటి కార్యక్రమాలలో యువత ముందుండాలని అన్నారు,

## మొంథా తుఫాన్ బాధితుడికి చేయూతనిచ్చిన.. తే. దే. పా. నాయకులు సాదు నాగేశ్వరరావు

బాపట్ల జిల్లా(శుభోదయం న్యూస్):



పట్టణంలోని పటేల్ నగర్. మొంథా తుఫాన్ విపత్తు కారణంగా ఒంటరిగా జీవనం సాగిస్తున్న రిక్షా కార్మికుడు, కత్తుల కోటయ్య పూరిల్లు పూర్తిగా నేలమట్టం కాగా దిక్కుతోచని స్థితిలో వున్న కార్మికుడికి పటేల్ నగర్ కు చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు, సాదు నాగేశ్వరరావు కు విషయం తెలియగా వెంటనే స్పందించి సేవా దృక్పథం కలిగిన మనసుతో రిక్షా కార్మికుడిని కలిసి కట్టుకోవడానికి, బట్టలు, దుప్పటి ,ఖర్చులు కావలసిన నగదు అందజేయడం జరిగింది.

## సమైక్యత కు ప్రతీక సర్దార్ పటేల్ అని చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు

ఏలూరు జిల్లా ప్రతినిధి- ప్రసాద్ (శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినోత్సవం సందర్భంగా చింతలపూడి లొ పోలీస్ శాఖ వారు నిర్వహించే ఐక్యత దివాస్ పురస్కరించు కొని పోలీస్ శాఖ నిర్వహించిన రన్ ఫర్ యూనిటీ నీ చింతలపూడి, మినీ బస్టాండ్ వద్ద ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ పటేల్ గారు తొలి భారతం హోంమంత్రిగా మరియు తొలి ఉప ప్రధానమంత్రి గా ఎంతో బాధ్యతాయుతంగా ఎన్నో సంస్కరణతో దేశానికి ఎంతో సేవ చేశారని కొనియాడారు. దేశంలోనీ ఎన్నో సంస్థానా లను ప్రభుత్వం లో విలీనం చేసి ఐక్యత ఐక్యత కు ప్రతీక గా నిలిచారు ఆయన మరణ అనంతరం1991 భారతరత్నతో ప్రభుత్వం సత్కరించింది అందుకు చిహ్నంగా ప్రభుత్వం ప్రపంచంలో అతి ఎత్తైన ఐక్యత విగ్రహం గుజరాత్ లో ఏర్పాటు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలొ నాయకులు మరియు పోలీస్ శాఖ వారు పాల్గొన్నారు

## శాసనసభ్యుల సమక్షంలో మార్కెట్ యార్డ్ బాధ్యతలు చేపట్టిన చిధరాల దుర్గ పార్వతి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా, చింతలపూడి మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ గా చీదరాల దుర్గా. పార్వతి మధుబాబు శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగ. రోషన్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ చింతలపూడి ఎమ్మెల్యే సహకారంతో నాపై పార్టీ ఉంచిన బాధ్యతలను గౌరవిస్తూ మార్కెట్ యార్డ్ ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని అన్నారు. కార్యక్రమంలో మండల జనసేన పార్టీ అధ్యక్షులు చీదరాల. మధుబాబు, మార్కెట్ యార్డ్ సిబ్బంది పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా చింతలపూడిలో స్థానిక బాలికోన్నత పాఠశాలలో హెచ్ఎం శ్రీ మాటూరి చక్రధర్ రావు గారి అధ్యక్షతన సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐ ఆఫ్ పోలీస్ శ్రీ క్రాంతి కుమార్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత విశేషాలు గురించి వివరిస్తూ తల్లిదండ్రులు పిల్లలపై ఎన్నో ఆశలతో పాఠశాలకు పంపిస్తున్నారు మీ భవిష్యత్తు బాగుండాలని వారు శ్రమ పడుతూ మిమ్ములను చదివించే ఉద్యమం చేస్తున్నారు ప్రేమ వ్యామోహాలకు పడవద్దని తస్మాత్ జాగ్రత్త అని తెలియజేశారు పటేల్ గారి ఉక్కు సంకల్పం ఆయనను బారిష్టరు చదివేలా చేసిందని మీరు కూడా గట్టి సంకల్పంతో ఉన్నతంగా ఎదగాలని ప్రబోధించారు సివిల్ సర్వీసెస్ లను భారతదేశంలో మొట్టమొదట ప్రవేశపెట్టిన దేశ ఉన్నత పౌరుడుగా అభివర్ణించారు వన్ నేషన్ వన్ విజన్ వన్ ఐడెంటిటీ సర్దార్ వల్లభాయ్ పటేల్ నినాదం అని ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు లీడర్షిప్ క్వాలిటీస్ డెవలప్ చేసుకోవాలని పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి కే సుజాత కే కమల ఏ వాణి ప్రశాంతి ప్రసంగించారు రాజబాబు వందన సమర్పణ చేసినారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):




ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలో భారతదేశ ప్రథమ హెూంశాఖ మంత్రివర్యులు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలు ఏక్తా దివాస్ పేరిట ప్రకాశం డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల కరస్పాండెంట్ వద్ది జనార్ధన్ రావు పాల్గొని దేశ సమగ్రతను దేశ ఐక్యతను గురించి వివరించడం జరిగింది. భారతదేశ సంస్థానాల విలీనికరణలో వల్లభాయ్ పటేల్ చేసిన సేవను విద్యార్థులకు వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులందరూ ర్యాలీ నిర్వహించి కొయ్యలగూడెం ప్రధాన సెంటర్లో దేశ ఐక్యత కోసం మానవహారం చేపట్టి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకులు సిహెచ్ హనుమాన్ చౌదరి, కళాశాల ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డి శ్యాం ప్రకాష్, అధ్యాపకులు రాజాజీ, వరలక్ష్మి, షారోన్, భవాని, వసంత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రొఫెషన్ ఎక్సైజ్ పోలీస్ వారి ఆధ్వర్యంలో బెల్ట్ షాప్ పై దాడులు

ఏలూరు జిల్లా, ప్రతినిధి- ప్రసాద్(శుభోదయం న్యూస్):



ఏలూరు జిల్లా , శ్రీ. ఏ.ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారము చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి మండలం నామవారం గ్రామం లో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించగా చింతలపూడి మండలం నామవారం గ్రామానికి చెందిన బోడ గోపాలరావు అను వ్యక్తి ని (05) మధ్యం సీసాలతో అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడమైనది. అలాగే ఎన్ఫోర్స్మెంట్ సి ఐ భోగేశ్వరరావు మరియు సిబ్బంది కలిసి లింగపాలెం మండలం యడవల్లి గ్రామంలో ఎక్సైజ్ నేరముల కొరకు దాడులు నిర్వహించగా పలాగని సురేష్ అను వ్యక్తి వద్ద నుండి (02) లీటర్ల నాటు సారాయిని స్వాదినపరచుకుని కేసు నమోదు చేయడమైనది. అలాగే లింగపాలెం మండలం యడవల్లి గ్రామానికి చెందిన పలాగని సురేష్ అనే వ్యక్తిని మరియు టి. నరసాపురం మండలం జగ్గవరం గ్రామానికి చెందిన బొడ్డపాటి చందు అను వ్యక్తిని మరియు బంధంచెర్ల గ్రామానికి చెందిన వీరంకి పెద నాగయ్య అను ముగ్గురని తహసీల్దార్ ఎదుట హాజరు పరిచినట్లు ఎక్సైజ్ సి ఐ అశోక్ శుక్రవారం తెలిపారు. తహసీల్దార్ ముగ్గురి పై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ స్టేషన్ సి ఐ అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారని సి. ఐ పి.అశోక్ తెలియజేశారు

# సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ సిద్ధం పోలవరం ఎమ్మెల్యే చిర్రి






జీలుగుమిల్లి(శుభోదయం న్యూస్):

జీలుగుమిల్లి మండలం పాకలగూడెం గ్రామానికి చెందిన తెల్లం స్వాతి అనే మహిళ భర్తను కోల్పోయి, ముగ్గురు చిన్నారుల బాధ్యతలను మోస్తూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులతో జీవనం కొనసాగిస్తున్న పరిస్థితి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలుసుకొని హృదయపూర్వకంగా స్పందించారు. ఆమె కుటుంబం ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని, ఎమ్మెల్యే వెంటనే స్పందించి చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ. 30,000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "సమాజంలో ఎవరు ఇలాంటి దుస్థితిలో ఉంటే మనం పక్కన నిలబడి అండగా ఉండటం మన కర్తవ్యమని ప్రభుత్వ పథకాలతో పాటు వ్యక్తిగతంగా కూడా మనం సహకారం అందించాలని, తెల్లం స్వాతి కుటుంబానికి భవిష్యత్తులో కూడా విద్య, వైద్యం, జీవనోపాధి విషయంలో పూర్తి స్థాయిలో సహాయం చేస్తాం" అని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడి, పిల్లల భవిష్యత్తు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు చదువులో వెనుకపడకుండా ఉండేందుకు అవసరమైన సహాయం అందిస్తామని తెల్లం స్వాతి కి హామీ ఇచ్చారు. ఈ సందర్భంలో గ్రామస్తులు ఎమ్మెల్యే మానవతా చర్యను ప్రశంసించారు. "ఇబ్బందుల్లో ఉన్నవారిని తన సొంత కుటుంబసభ్యుల్లా ఆదరిస్తున్న చిర్రి బాలరాజు అందరికీ ఆదర్శం" అని స్థానికులు అభిప్రాయపడ్డారు. చిర్రి చారిటబుల్ ట్రస్ట్ ఇప్పటివరకు పోలవరం నియోజకవర్గంలో అనేక పేద కుటుంబాలకు, విద్యార్థులకు, రోగులకు, వృద్ధులకు అండగా నిలుస్తూ మానవతా సేవలకు మారుపేరుగా మారిందని, ఎల్లప్పుడూ ప్రజల పక్షాన ఉండే నాయకుడిగా, మానవతా దృక్పథంతో ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకునే నేతగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరోసారి తమ విశిష్టతను చాటారు.

# తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన - ఎమ్మెల్యే చిర్రి







పోలవరం ప్రతినిధి(శుభోదయం న్యూస్):

కొయ్యలగూడెం మండలం పరింపూడి గ్రామంలో తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు రైతులకు ఆర్థిక, వ్యవసాయ పరమైన భరోసా, ముంథా తుఫాన్ ప్రభావం వల్ల పరింపూడి గ్రామ పరిసరాల్లో విస్తృత స్థాయిలో పంటలు దెబ్బతినడంతో గ్రామ రైతులు తీవ్రంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ పరిస్థితిని గమనించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శుక్రవారం గ్రామానికి వెళ్లి నష్ట పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మైదానాల్లోకి వెళ్లి రైతులతో నేరుగా మాట్లాడి పంట నష్టాన్ని సమీక్షించారు. వరి తదితర పంటలు ముంథా తుఫాన్ వానలతో దెబ్బతిన్నాయని రైతులు వివరించగా, ఎమ్మెల్యే వారికి పూర్తి భరోసా ఇచ్చారు. నష్టపరిహారం కోసం వెంటనే వ్యవసాయ శాఖ అధికారులు, తహసీల్దార్లతో చర్చించి అర్హులైన ప్రతి రైతుకూ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పోలవరం ఎమ్మెల్యే చిర్రి మాట్లాడుతూ 'రైతు కష్టపడి పండించిన పంట ఇలా తుఫాన్ వానలతో నాశనం కావడం చాలా బాధాకరం అని, ప్రభుత్వం దృష్టికి ఈ విషయం తక్షణమే తీసుకువెళ్తాం అని, ప్రతి రైతు నష్టపోకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని, ఎమ్మెల్యే తెలిపారు. రైతులందరూ ధైర్యంగా ఉండాలని, ప్రజలకు తోడుగా ఈ ఎమ్మెల్యే ఎప్పుడు ఉంటాడని మరోసారి స్పష్టం చేశారు. అలాగే గ్రామంలోని విద్యుత్, రోడ్డు సదుపాయాలు కూడా తుఫాన్ వానలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించి, వాటి పునరుద్ధరణకు సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతు సంఘాల నాయకులతో సమావేశమై తుఫాన్ కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. అవసరమైతే ప్రత్యేకంగా ప్రభుత్వ బృందం గ్రామల్లో పర్యటించి నష్టాల అంచనా వేయడానికి వచ్చేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నిర్మలా కిషోర్, జనసేన మండల అధ్యక్షులు తోట రవి, టిడిపి మండల అధ్యక్షులు పారేపల్లి నరేష్, బీజేపీ మండల అధ్యక్షులు బొలిశెట్టి వాసు, టౌన్ అధ్యక్షులు మాదేపల్లి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి మద్దు తేజ, కోనా కుమార్ బాబు, సొసైటీ అధ్యక్షులు దుగ్గిన శ్రీనివాస్, టిడిపి మండల కార్యదర్శి బొబ్బర్ చినరాజు, ఎస్టి కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మి, ఎడ్యుకేషనల్ అండ్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ డైరెక్టర్ పెండ్యాల రమాదేవి, తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆకుల అరుణ, వ్యవసాయ శాఖ ఏడి బుచ్చిబాబు, తాసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో అధికారులు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# మానవ హక్కులు, కుల వివక్షత గురించి అవగాహన సమావేశం

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం (శుభోదయం న్యూస్):

సి బెళగల్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ నందు సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ టీ భాస్కర్ ఆధ్వర్యంలో మానవ హక్కుల గురించి నెలనెలా జరిగే కార్యమములో బాగంగా ఈరోజు అనగా 31-10-2025 శుక్రవారము రోజున యస్ సి కాలనీ సి బెళగల్ నందు సివిల్ రైట్స్ గురించి సి బెళగల్ మండల తహసిల్దార్ ఈ. వెంకటలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు, ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ భాస్కర్ మాట్లాడుతూ మానవ హక్కుల గురించి వివరిస్తూ సమాజంలో అందరూ సమానమే కుల వివక్షత చూపరాదని మన దేశంలో సమానత్వపు హక్కు రాజ్యాంగము ద్వారా హక్కు కలిగినదని మానవ హక్కులకు భంగం కలిగిస్తే చర్యలు తప్పవు అన్నారు, అనంతరం తహసిల్దార్ ఈ వెంకట లక్ష్మి మాట్లాడుతూ మానవ హక్కుల గురించి కుల వివక్షత గురించి వివరిస్తూ గ్రామంలో మండలంలో ఎక్కడైనా కొళాయిల దగ్గర గాని హెూటళ్ల లలో రెండు గ్లాసుల పద్ధతి ఇంకా ఎక్కడైనా ఉన్నదా అలా ఉంటే మాకు తెలియజేయండి మేము వచ్చి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేస్తూ భారత రాజ్యాంగం ద్వారా సమానత్వపు హక్కు మనమందరం కలిగి ఉన్నామని కాబట్టి అందరూ సమానమే అని తెలియజేస్తూ కుల వివక్షత ఎక్కడ చూపరాదని తెలియజేశారు, అనంతరం పి భీమన్న మాట్లాడుతూ చట్టం ప్రకారం సమానత్వపు హక్కు అందరికీ వర్తిస్తుందని అందరూ సమానమే అని తెలియజేస్తూ గ్రామంలో ఎస్సీ కాలనీకి మండల స్థాయి అధికారులు వచ్చి మానవ హక్కుల గురించి కుల వివక్షత గురించి వివరించడం చాలా రోజుల తర్వాత ఈ ఇలాంటి సమావేశాలు నిర్వహించడం పట్ల అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సమావేశంలో రెవిన్యూ సిబ్బంది రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్ ,వీఆర్వోలు శేఖర్, వెంకటేశు, గౌరీ పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి హెడ్ కానిస్టేబుల్ తిమ్మప్ప కానిస్టేబుల్ సుదర్శన్ గ్రామ పెద్దలు పి .భీమన్న , పెద్దమనిషి పి మారెప్ప పెద్ద రాముడు, దేవదాసు, పెద్ద హనుమంతు, దళిత యువకులు ఎస్సీ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రతి నెల ఒక చర్చికి ఆర్థికంగా తోడ్పాటు జయ కాంత్ క్రిస్టియన్

కర్నూలు జిల్లా, స్టాఫ్ రిపోర్టర్ పి నాగరత్నం(శుభోదయం న్యూస్):




కర్నూల్ లో ప్రతి నెల (మీరు) సంఘ కాపరులు చేసిన 100/– రూపాయలు ఆపైన ఆర్థిక తోడ్పాటును మరియు పాల సమాజంలోని సంఘ కాపరి వారి నెల జీవితంలోని దశమ భాగాలను కలిపి అక్టోబర్ నెల అల్వాల ఏబీఎన్ సంఘానికి 50వేల రూపాయలు ఆర్థిక తోడ్పాటు చేయడం జరిగినదని అని రెవరెండ్ జయ కాంత్ క్రిస్టియన్ తెలియజేశారు. సహకరించిన సంఘ కాపరులకు మరియు దేవుని రాజ్య విస్తరణలో భాగస్వాములైన మీకందరికీ వందనాలు తెలియజేస్తూ దేవుడు మిమ్మల్ని మీ కుటుంబాలను దీవించి ఆశీర్వదించును గాక. అని తెలియజేశారు. ఈ సమావేశంలో ఏబీఎన్ సంఘాల పాస్టర్లు పాల్గొన్నారు.

## లింగసముద్రం మండలంలో నేడు పింఛన్ల పంపిణీ కార్యక్రమం

లింగసముద్రం, కే సురేష్ (శుభోదయం న్యూస్):



లింగసముద్రంమండలములోని 13 సచివాలయ పరిధిలో 16 గ్రామ పంచాయతీల లో మొత్తం 5227 పింఛన్లను వికలాంగులు వితంతువులు మరియు వృద్ధులు మొదలైన పెన్షన్ల దారులకు రూ 22754500/లను పంపిణీ చేయుటకు సిబ్బంది శనివారం ఉదయము 7:00 నుండి అందుబాటులో ఉంటారు కావున సాయంత్రం ఐదు గంటల లోపు అందరూ తీసుకోవాల లింగసముద్రం ఎంపీడీఓ కె శ్రీనివాసులు తెలిపారు.

## నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ డి.సీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధ మేడం గారు

బద్వేల్ నియోజకవర్గం, గోపవరం మండలం, రిపోర్టర్ నాగేంద్ర(శుభోదయం న్యూస్):



ఈ రోజు గోపవరం మండలం బేతాయపల్లి గ్రామానికి చెందిన వై.యస్.ఆర్.సి.పి కార్యకర్త ఎస్ .వెంకటసుబ్బారెడ్డి గారి భార్య నాగలక్ష్మి అనారోగ్యం తో మృతి చెందడం జరిగింది.ఈ రోజు వారి గ్రామానికి వెళ్ళి వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలతో నివాళులు అర్పించి న ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, ఎమ్మెల్యే శ్రీమతి డా.దాసరి సుధ మేడం .అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అన్ని రకాలుగా అండగా ఉంటామని తెలపడం జరిగింది.. ఈ కార్యక్రమం లో రమణారెడ్డి, అట్లూరు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ రెడ్డి, గోపవరం మండల కన్వీనర్ రవిచంద్ర రెడ్డి, నరసింహారెడ్డి, మల్లికార్జున రెడ్డి, పుల్లయ్య,ఇతర ముఖ్యమైన నాయకులు పాల్గొన్నారు.

## చేనేత మగ్గం గుంతలను పరిశీలించిన జనసేన నేత. జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శికి వినతి పత్రాన్ని అందిస్తున్న చేనేత కార్మికులు

సిద్దవటం మండల, విలేకరి జాకీర్ హుస్సేన్(శుభోదయం న్యూస్):



మండలంలోని మాధవరం–1 పరిధి పార్వతీపురం లోని చేనేత కార్మికుల మగ్గం గుంతలను శుక్రవారం జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాలరామయ్య పరిశీలించారు. బాధితుల వినతి మేరకు చేనేత కార్మికులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మగ్గం గుంతల్లోకి నీరు చేరింది. దీంతో సామాగ్రి దెబ్బతినడమే కాకుండా కూలి పనులు కూడా నిలిచిపోయాయన్నారు. ఈ కారణంతో కుటుంబ పోషణ భారంగా మారి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లి చేనేత కార్మికులను ఆదుకునే దిశగా చర్యలు చేపడతామని రామయ్య తెలిపారు.

## కోటి సంతకాల సేకరణలో వైఎస్ఆర్సిపి నేతల భాగస్వామ్యం

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు మండలం మోపాడు గ్రామ పంచాయతీలోమెడికల్ కాలేజీలు ప్రైవేటు ని నిరసిస్తూ జగన్ అన్న తలపెట్టిన కోటి సంతకాలు కార్యక్రమం లో పాల్గొన్న పామూరు మండల వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షుడు శ్రీ గంగసాని హుసేన్ రెడ్డి , జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య ఈ కార్యక్రమంలో దండు నారాయణ రెడ్డి, అంబరవరపు లక్ష్మీ నారాయణ రెడ్డి,పాలకొండ హజరత్ రెడ్డి, బోయిళ్ల తిరుపతిరెడ్డి,బోయిళ్ల మల్లికార్జునరెడ్డి,బోయిళ్ల మాధవరెడ్డి, బోయిళ్ళ మహేంద్ర, బోయళ్ళసురేష్ రెడ్డి. పాతపాటి మాలకొండయ్యా, కరేటి తిరుపతయ్యా, పాతపాటి మధు,కొత్తపల్లినాయభ రసూల్,కల్లూరి జగన్, కల్లూరి రామసుబ్బారెడ్డి, కల్లూరి జయరామి రెడ్డి, బోట్ల హజరత్, జక్కు శ్రీనివాసరెడ్డి,గనుగపెంట రామకృష్ణ రెడ్డి. వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలేపల్లి వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు టౌన్ అనిల్ గార్డెన్స్ లో పోలేపల్లి బాలసిద్దయ్య – సంపూర్ణ గార్ల కుమార్తె శిరీష కళ్యాణ వేడుకలో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన కనిగిరి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ కళ్యాణ వేడుకలో గంగసాని హుస్సేన్ రెడ్డి, చప్పిడి సుబ్బయ్య,కల్లూరి రామిరెడ్డి,యాదాల సాయికిరణ్,గట్ల విజయభాస్కర్ రెడ్డి,షేక్ చాంద్ బాషా, చల్లా సుబ్బారావు,శ్రీరామ శ్రీనివాసులు, జొన్నలగడ్డ గోవిందయ్య,చెనికల శ్రీనివాసులు, గాజులపల్లి శ్రీనివాసులు రెడ్డి,తుపాకుల ఆంజనేయుల రెడ్డి,నన్నసాని గుండయ్య,పాలేటి ప్రేమ్, షేక్ కాలేష,మద్దెల హరీష్, వాకమల్ల కోటిరెడ్డి, దండు నారాయణ,పేయ్యల రమణయ్య, పుట్లూరి రమణారెడ్డి, కాకు సుధాకర్,పోతల రమేష్, కోటపాటి బాలకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహణ కార్యక్రమంలో పాల్గొన్న షేక్ హాజీ గౌస్.

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు పాత స్టేట్ బ్యాంక్ రోడ్ లోని శుక్రవారం ఉదయం డాక్టర్ సుబ్బారాయుడు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. మెడికల్ క్యాంపుకు వచ్చిన రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్,ఏ.ఎన్.ఎం షేక్ షమీన, ఆశ వర్కర్ షేక్ రజియా, బూత్ ఇన్చార్జ్‌లు సయ్యద్ ఖాదర్ భాషా, సలాం షేక్ ఖాజా మొద్దీన్, మోబీన మౌలాలి, కె.ఎస్. ఎస్.సభ్యురాలు హరిత, టిడిపి మహిళా నేత షేక్ షాహిర, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



పామూరు పట్టణ అనిల్ గార్డెన్లో పోలేపల్లి బాల సిద్ధయ్య సంపూర్ణ కుమార్త శిరీష కళ్యాణ వేడుకల్లో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగు పట్టణ యువత అధ్యక్షులు మెంటా నరసింహారావు ఈ కార్యక్రమంలో సిద్దయ్య కుటుంబ సభ్యులు మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్
ం(శుభోదయం న్యూస్):

పామూరు పట్టణ అనిల్ గార్డెన్లో పోలేపల్లి బాల సిద్ధయ్య సంపూర్ణ కుమార్త శిరీష కళ్యాణ వేడుకల్లో పాల్గొని నూతన వధువును ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి తదుపరి వలేటి వారి పాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామం నందు టెంకం ప్రసాద్ మేనకో.డలు ఆవుల దుర్గ లక్ష్మి వివాహ వేడుకల్లో పాల్గొని దుర్గా లక్ష్మిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం పోశం సూర్యచంద్ర కుమారుడి అజయ్ వివాహ వేడుకల్లో పాల్గొని వరుడుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడు ఆకుపాటి వెంకటేష్ ఈ కార్యక్రమంలో షేక్ నాయబ్ రసూల్, గద్దె సుధాకర్, ఇండ్ల నరసింహారావు, తాళ్లపల్లి వెంకటయ్య, మల్యాద్రి రెడ్డి, పుప్పాల రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.







## కలుపు మందు తాగి వ్యక్తి మృతి

ఏలూరు జిల్లా, ప్రతినిధి -ప్రసాద్ (శుభోదయం న్యూస్):

ఏలూరు జిల్లా కోయిలగూడెం మండలంలో కలుపు మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన వేదాంతపురం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో వేదాంతపురం గ్రామానికి చెందిన నూజేటి రాజు తండ్రి వెంకటరత్తయ్య, రాజు నాలుగు సంవత్సరాల నుండి చెడు వ్యసనాలకు అలవాటు అయ్యి, ప్రతిరోజు మద్యం సేవించి వచ్చి తన భార్యను, పిల్లలను తిడుతు, కొడుతూ ఉండటంతో భార్య రమాదేవి ప్రతిరోజు త్రాగి డబ్బులు ఇంటిదగ్గర ఇవ్వకుండా పాడు చేస్తున్నావని భర్త రాజును అడగగ , శుక్రవారం ఉదయం తెల్లవారుజామున 5 గంటల సమయంలో పొలం వెళుతున్నాను అని చెప్పి వెళ్లి కలుపు మందు త్రాగడం జరిగిందని, కలుపు మందు తాగిన తన భర్తను జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకు వెళగా చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగిందని ఆమె ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కు నివాళులు అర్పించిన టిడిపి ఇంచార్జ్ ఎరిక్షన్ బాబు

ఎర్రగొండపాలెం మండల, రిపోర్టర్ నారాయణ(శుభోదయం న్యూస్):




యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి హోం మంత్రి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు . కార్యక్రమంలో చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల టిడిపి అధ్యక్షులు చిట్యాల వెంగళ రెడ్డి, యర్రగొండ పాలెం మాజీ సర్పంచ్ కంచర్ల సత్యనారాయణ గౌడ్ పట్టణ అధ్యక్షుల మల్లికార్జున మహేష్ నాయుడు ఆకుల రమేష్ ఆనందు వెంకటసుబ్బయ్య మంత్రు నాయక్ కూటమి నాయకులు పాల్గొన్నారు

## చెనికల వారి నిశ్చితార్థం వేడుకల్లో పాల్గొన్న దారపనేని

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):



కనిగిరి నియోజకవర్గం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని జంగాల పల్లె వాస్తవ్యులు చెనికల వెంకటేశ్వరరావు శ్రీమతి చెంచులక్ష్మి దంపతుల కుమార్తె శ్రావణి, బాలే బోయిన మాలకొండ రాయుడు శ్రీమతి తిరుపతమ్మ దంపతుల కుమారుడు ప్రవీణ్ కుమార్ ల నిశ్చితార్థం వేడుకలు విజయవాడలోని సుందర కమల నిలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ నిశ్చితార్థం వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని ప్రవీణ్ కుమార్, శ్రావణి లకు అభినందనలు తెలిపారు. ఈ నిశ్చితార్థం వేడుకల్లో తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, చెనికల మాల కొండయ్య (కరణం) చెనికల చినమాల కొండయ్య (బొజ్జయ్య) చెనికల నాగేశ్వరరావు, మానం మల్లికార్జున రావు, కిరణ్, బొడ్డు సుధాకర్, రవి, చెనికల రామయ్య, మానం రత్తయ్య, చెనికల వారి కుటుంబ సభ్యులు, బాలే బోయిన వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.


## ఐక్యత కోసం పామూరు పట్టణంలో ర్యాలీ నిర్వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ భీమా నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు.

పామూరు మండల, రిపోర్టర్ బండి రమేష్(శుభోదయం న్యూస్):




స్వాతంత్ర్య సమరయోధుడు దేశ తొలి ఉప ప్రధానమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం ను పామూరు పట్టణంలో సిఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో సామాజిక ఐక్యత, శాంతి సౌభ్రాతృత్వాల కోసం పామూరు పట్టణంలో పోలీసులు శుక్రవారం “ఐక్యత కోసం పరిగెత్తండి” అనే శీర్షికతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐ భీమా నాయక్ నేతృత్వం వహించారు.పట్టణంలోని పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన వీధుల గుండా సాగి ప్రజల్లో ఐక్యత, జాతి సౌహార్దంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ భీమా నాయక్ మాట్లాడుతూ, సమాజం అభివృద్ధి చెందాలంటే అందరూ కలసి ముందుకు సాగాలని, చిన్నతనాలు, భిన్నతలను పక్కనబెట్టి ఐక్యతతో జీవించాలని అన్నారు. యువతలో దేశభక్తి, సేవాస్పృహ పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు. శాంతి ప్రతిజ్ఞ చేయించారు ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రవితేజ స్టామినాకు అసలు పరీక్ష



రేపు సాయంత్రం నుంచి మాస్ జాతర ప్రీమియర్లు ప్రారంభం కాబోతున్నాయి. రవితేజ సినిమా విడుదలవుతోందంటే ఓ రేంజ్ హడావిడి కనిపించాలి. కానీ ఇప్పటికైతే ఆ స్థాయి సౌండ్ సోషల్ మీడియాలో వినిపించడం లేదు. ఒక పక్క తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న తుఫాను, ఇంకోవైపు బాహుబలి ది ఎపిక్ రీ రిలీజ్ హంగామా వెరసి మాస్ రాజా మూవీ మీద పెద్ద ప్రభావమే చూపిస్తున్నాయి. హైదరాబాద్ లో అడ్వాన్స్ బుకింగ్స్ బాగానే ఉన్నాయి కానీ మిగిలిన ప్రాంతాల్లో మాస్ జాతర హడావిడి ఆశించిన స్థాయిలో లేదు. ప్రమోషన్ల పరంగా టీమ్ చేసుకున్న ప్లానింగ్ మరీ గొప్ప ఫలితాలు ఇవ్వలేదన్నది వాస్తవం. ఒకరకంగా చెప్పాలంటే రవితేజ స్టామినాకి ఇది అగ్ని పరీక్షే. ఎందుకంటే చేసింది రెగ్యులర్ కమర్షియల్ ఎంటర్ టైనరే అయినా మాస్ జనాలు కన్విన్స్ అయ్యేలా కంటెంట్ ఉంటే ఈజీగా హిట్టు కొట్టొచ్చు. దానికి ధమాకానే మంచి ఉదాహరణ. ఆ సినిమాకు సంగీతం అందించిన భీమ్స్ ఇప్పుడీ మాస్ జాతరకు పని చేసినప్పటికీ ఆ స్థాయి వైరల్ సాంగ్స్ ఇవ్వలేకపోవడం మైనస్ గా నిలిచింది. ట్రైలర్ కొచ్చిన రెస్పాన్స్ కూడా జస్ట్ ఓకే అనిపించుకుంది తప్ప వావ్ కాదు. ప్రీ రిలీజ్ ఈవెంట్ లో స్వయంగా రవితేజనే గతంలో చిరాకు కలిగించాను, ఇది పక్కా హిట్టని హామీ ఇవ్వడం ఫ్యాన్స్ నమ్మకం పెరిగేలా చేసింది. ఇక అసలైన టైం వచ్చేసింది. రేపు సాయంత్రం ఆరు గంటల నుంచే మాస్ జాతర షోలు మొదలైపోతాయి. టాక్ చాలా కీలకం కానుంది. జస్ట్ యావరేజ్ అనిపించుకున్నా రికవరీ చేయడం రవితేజకు మంచి నీళ్లు తాగినంత ఈజీ. లేదూ హిట్టు అనిపించుకుంటే కనీసం రెండు వారాలు మంచి ర్యాంపేజ్ ఉంటుంది.

# ‘తాండవం’ బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్



నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ‘అఖండ 2: తాండవం. ఈ సినిమా అఖండకు సీక్వెల్‌గా వస్తోంది.రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట సినిమాను ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఎం తేజస్విని నందమూరి చిత్రాన్ని సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ‘అఖండ 2: తాండవం’ ప్రమోషనల్ కంటెంట్‌కి మంచి రెస్పాన్స్ వచ్చిన సంగతి తెలిసిందే. లేటెస్ట్‌గా వచ్చిన బ్లాస్టింగ్ రోర్ గ్లింప్స్ పాన్ ఇండియా వైడ్‌గా సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక సినిమా బ్యాగ్రౌండ్ స్కోర్‌ని తమన్ సంస్కృత శ్లోకాలను అద్భుతంగా పఠించే నైపుణ్యం వున్న పండిట్ శ్రవణ్ మిశ్రా, పండిట్ అతుల్ మిశ్రా సోదరులతో రికార్డ్ చేశారు. కాగా ఇప్పుడు బ్యాగ్రౌండ్ స్కోర్ కోసం సర్వేపల్లి సిస్టర్స్ ని పరిచయం చేస్తున్నారు. సర్వేపల్లి సిస్టర్స్ ‘అఖండ 2: తాండవం’ కోసం తమ డివైన్ వోకల్స్ అందించారు. ఇప్పటికే వచ్చిన అఖండ బ్యాగ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు పూనకాలు తెప్పించగా అఖండ 2 బ్యాగ్రౌండ్ స్కోర్ పై అంచనాలు రెట్టింపవుతున్నాయి.

# ఏ.ఆర్ రెహమాన్ కన్సర్ట్‌లో పెద్ది అప్‌డేట్.. బుచ్చిబాబు పోస్ట్ వైరల్

మెగా పవర్‌స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న గ్రామీణ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా ‘పెద్ది’. బుచ్చిబాబు సాన దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం ప్రస్తుతం శ్రీలంకలో రొమాంటిక్ సాంగ్ షూటింగ్‌లో ఉంది. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్, గ్లింప్స్ అభిమానుల్లో భారీ అంచనాలను రేకెత్తించాయి. అయితే తాజాగా ఈ సినిమాకు సంబంధించి క్రేజీ అప్‌డేట్‌ను పంచుకున్నాడు దర్శకుడు బుచ్చిబాబు సానా. ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో నిర్వహించే ‘ది వండర్‌మెంట్ హైదరాబాద్’ మ్యూజిక్ కాన్సర్ట్‌లో ‘పెద్ది’ సినిమా ఫస్ట్ సింగిల్ విడుదల కాబోతుందని వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ వార్తలకు బలం చేకూరుస్తూ.. దర్శకుడు బుచ్చిబాబు తాజాగా ఒక పోస్ట్ పెట్టాడు. ఈ పోస్ట్‌లో నవంబర్ 8న హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగబోయే రెహమాన్ కన్సర్ట్ కోసం ఆతృతగా ఎదురుచూస్తున్న. ఆరోజు పెద్ది కూడా అప్‌డేట్ ఉండబోతుంది.. అప్పటివరకు వెయిట్ చేయడంటూ బుచ్చి ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. దీంతో పెద్ది ఫస్ట్ సింగిల్ కన్ఫర్మ్ అని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ చిత్రంలో కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, సీనియర్ నటుడు జగపతి బాబు, బాలీవుడ్ నటుడు దివ్యేందు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్న ఈ చిత్రం 2026 మార్చి 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ కానుంది. రామ్ చరణ్, జాన్వీ కపూర్ కాంబినేషన్, ఏఆర్ రెహమాన్ సంగీతంతో ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి.





# 64 ఏళ్ల హీరో సరసన 27 ఏళ్ల హీరోయిన్.. కట్ చేస్తే.. బాక్సాఫీస్ షేక్ చేసిన సినిమా..

ప్రస్తుతం సినీరంగుల ప్రపంచంలో స్టార్ హీరోస్ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరిస్తున్నారు. ఆరు పదులు, ఏడు పదుల వయసులోనూ అటు సినిమాలు, ఇటు ఫిట్నెస్ విషయంలో కుర్ర హీరోలకు గట్టిపోటి ఇస్తున్నారు. అయితే మీకు తెలుసా.. ? సినియర్ హీరోలకు జతగా యంగ్ హీరోయిన్స్ జతకట్టిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యాయి. సినిమా పరిశ్రమలో హీరోహీరోయిన్స్ వయసు వ్యత్యాసం గురించి అప్పుడప్పుడు చర్చ జరుగుతుంది. కొన్నిసార్లు విమర్శలు సైతం వస్తుంటాయి. మరికొన్ని సందర్భాల్లో అదేచిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్‌అవుతుంటాయి. ఇటీవల సికిందర్ సినిమాల సల్మాన్ ఖాన్ సరసన రష్మిక నటించడంపై ఏజే డిఫరెన్స్ అంటూ ట్రోల్స్ జరిగాయి. దీంతో విమర్శలపై గట్టిగానే స్పందించారు సల్మాన్. కానీ గతంలో 64 ఏళ్ల స్టార్ హీరో సరసన 27 ఏళ్ల హీరోయిన్ నటించిన సినిమా సూపర్ హిట్ అయ్యింది. ఇంతకీ ఆ సినిమా పేరెంటీ.. ? నటీనటులు ఎవరో తెలుసుకుందామా. ఇప్పుడు మనం మాట్లాడుకుంటున్న హీరోహీరోయిన్స్ ఎవరో కాదండి. సూపర్ స్టార్ రజినీకాంత్.. హీరోయిన్ సోనాక్షి సిన్హా. వీరిద్దరి కాంబోలో వచ్చిన సినిమా లింగా. డైరెక్టర్ కె. ఎస్ రవికుమార్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2014లో విడుదలై పాజిటివ్ రివ్యూస్ అందుకుంది. ఇందులో రజనీకాంత్ ద్విపాత్రాభినయం చేశారు. ఈ చిత్రంలో సోనాక్షి సిన్హా, అనుష్క శెట్టి ప్రధాన పాత్రలు పోషించారు. అయితే ఈ సినిమా సమయంలో రజినీ వయసు 64 సంవత్సరాలు.. కాగా.. సోనాక్షి వయసు కేవలం 27 సంవత్సరాలు కావడం గమనార్హం. అయినప్పటికీ వీరిద్దరి జోడి తెరపై ప్రేక్షకులను ఆకట్టుకుంది. అప్పట్లో ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం రజినీకాంత్ వయసు 74 సంవత్సరాలు. ఇప్పటికీ బ్యాక్ టూ బ్యాక్ చిత్రాలతో అలరిస్తున్నారు. చివరగా కూలీ చిత్రంలో కనిపించారు. డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో నాగార్జున, అమీర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ కీలకపాత్రలు పోషించారు. రూ.350 కోట్లతో నిర్మించిన ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. నివేదికల ప్రకారం ఈ సినిమాకు రజినీ రూ.150 కోట్లు పారితోషికం తీసుకున్నారు. మరోవైపు ఇప్పుడు జైలర్ 2 చిత్రీకరణంలో బిజీగా ఉన్నారు. ఈ చిత్రానికి నెల్సన్ దర్శకత్వం వహిస్తున్నారు.

# ఇది మీ హృదయాలను దోచుకుంటుంది



ఇన్నాళ్లు తన కామెడీతో నవ్వించిన ప్రియదర్శి హీరోగా మారి పలు విభిన్న పాత్రల్లో నటిస్తున్నాడు. పలు సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించి మెప్పించిన ఆయన ‘మల్లేశం’ తో హీరోగా మారి ‘బలగం’తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. గత కొద్ది కాలంగా హీరోగా రాణిస్తున్న ప్రియదర్శి వరుస హిట్లతో స్టార్ హీరోలకు పోటీగా నిలుస్తున్నాడు. ఇటీవల ‘కోర్టు’ చిత్రంతో హిట్ అందుకున్నాడు. ప్రస్తుతం ప్రియదర్శి ‘ప్రేమంటే’ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇది ‘థ్రిల్లు ప్రాప్తిరస్తు’ ట్యాగ్‌లైన్‌తో రాబోతుంది. ఇందులో ప్రియదర్శి సరసన ఆనంది హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని నవనీత్ శ్రీరామ్ తెరకెక్కిస్తుండగా.. శ్రీవెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తున్నారు. లవ్, కామెడీ, థ్రిల్లింగ్ అంశాలతో రాబోతున్న ఈ సినిమాకు లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుంచి విడుదలైన పోస్టర్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకోగా.. టీజర్ అప్డేట్ ఇచ్చారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా టీజర్ నవంబర్ 2న రాబోతున్నట్లు ప్రకటన చేశారు చిత్రబృందం. “ఇది మీకు ప్రేమ, నవ్వులు థ్రిల్స్ కోసం సిద్ధంగా ఉండండి. ఇదిమీ హృదయాలను దోచుకుంటుంది” అని రాసుకొచ్చారు. అలాగే ప్రియదర్శి ఫ్లోర్ క్లీన్ చేస్తున్న మాప్ పట్టుకుని ఉండగా.. ఆనంది కిటికీలు తలుపులు క్లీన్ చేసే స్ప్రే పట్టుకుని కనిపించింది.

# ది గర్ల్‌ఫ్రెండ్ సినిమా నుండి లిరికల్ సాంగ్ రిలీజ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా “ది గర్ల్ ఫ్రెండ్”. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా నవంబర్ 7న హిందీతో పాటు తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు ఈ సినిమా నుంచి ‘కురిసే వాన..’ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పాటకు రాకేందు మౌళి సాహిత్యాన్ని అందించగా కపిల్ కపిలన్ పాడారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ ఛాట్ బస్టర్ ట్యూన్ కంపోజ్ చేశారు. ‘కురిసే వాన..’ పాట ఎలా ఉందో చూస్తే ...’కురిసే వాన తడిపేయాలన్న భూమే ఏదో , సరదా పడుతూ పురి విప్పేస్తున్న నెమలే ఏదో, ఓ నీలి మేఘం, పెంచింది వేగం, ఆ జాబిలమ్మ చెంత చేరి వంతపాడి, కమ్మితే మైకం, లాయి లాయి లాయిలే..’ అంటూ వినగానే ఆకట్టుకునేలా సాగుతుందీ పాట. మెమొరబుల్ లవ్ సాంగ్ గా ‘కురిసే వాన..’ లవర్స్ తో పాటు మ్యూజిక్ లవర్స్ కు గుర్తుండిపోనుంది.